

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 1, ఫిబ్రవరి, 2023 | 16 పేజీలు


## హన్మకొండ నూతన కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

రాష్ట్ర ప్రభుత్వ ఐఏఎస్ అధికారుల బదిలిల్లో భాగంగా హన్మకొండకు నూతన కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన రాజీవ్‌గాంధీ హనుమంతు నిజామాబాద్‌కు బదిలీ అయినట్లు ఆయన స్థానంలో సిక్తాపట్నాయక్ కలెక్టర్‌గా విధులు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.



## ఆన్‌లైన్ మూల్యాంకనానికి విద్యార్థుల సుముఖత

2 లో..

దశల వారీ మూల్యాంకనానికి ఇంటర్ బోర్డు నిర్ణయం

అక్రమాలకు అడ్డుకట్ట

ఖర్చు తగ్గి త్వరగా ఫలితాలు విడుదల

పకడ్బందీ అమలుకు అధికారుల చర్యలు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఇంటర్మీడియెట్ బోర్డు ఉన్నతాధికారులు ప్రతి విద్యా సంవత్సరం ఇంటర్మీడియెట్ విద్యా విధానంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. విద్యార్థుల ఆసక్తి మేరకు కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వృత్తి విద్యా కోర్సులు సైతం అమలు చేస్తున్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు ఎంసెట్‌లో కూడా కళాశాలల్లోనే విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు వినూత్న పద్ధతులు అవలంభిస్తున్నారు. టెస్ట్ బుక్స్ ఉచితంగా అందజేయడంతో పాటు ఎంసెట్‌లో శిక్షణ పొందేందుకు మెటీరియల్ కూడా ఉచితంగా అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బోర్డు అధికారులు మరో అడుగు ముందుకేసి ఈ విద్యా సంవత్సరం ఇంటర్ జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేసేందుకు నిర్ణయించారు.



## నేడే మండెమెలిగే పండుగ



2 లో..

మేడారంలో సమ్మక్క సారలమ్మ గద్దెలు శుద్ధి పండుగ

పండుగ నిర్వహణకు సన్నద్ధమైన పూజారులు

మండెమెలిగే పండుగతో రెండవ ఘట్టం ప్రారంభం

ఆదివారం దేవతలకు భక్తుల మొక్కులు చెల్లింపు

తాడ్వాయి, ప్రభాతవార్త :

గిరిజనుల ఆరాధ్య దేవతలు అయిన సమ్మక్క సారలమ్మ మినీ మేడారం పండుగకు సమ్మక్క సారలమ్మ పూజారులు మండెమెలిగే పండుగను నేడు బుధవారం నిర్వహించనున్నారు. పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు మునేందర్, ముక్కెర కృష్ణ, సిద్దబోయిన సురేందర్, సిద్ధబోయిన స్వామి, ఆలయ అర్చకులు సిద్ధబోయిన అరుణ్‌కుమార్, సిద్ధబోయిన అనిల్‌కుమార్, సమ్మక్క గద్దెను మంచినీటితో శుద్ధి చేసి పసుపు కుంకుమలు పెట్టి అలంకరిస్తారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



వ్యవసాయ, విద్య, వైద్య, గ్రామీణ, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని వ్యవసాయ, విద్య, వైద్యం, గ్రామీణ, పట్టణాభివృద్ధి, ప్రజాసంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రష ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. హన్మకొండ జిల్లా కమలాపురం మండలం గూడూరు గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం చేరుకున్న రాష్ట్రష ఐటీ, పురపాలక శాఖ మంత్రికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ మనుమంతు, నగర పోలీస్ కమీషనర్ కే.రంఘునాథ్ తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

కమలాపురం మండల కేంద్రంలో 43.5 కోట్లతో నిర్మించిన మహాత్మజ్యోతిరావుపూలే బాలికలు, బాలుర, విద్యాలయం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రభుత్వ జూనియర్ కళాశాలను, కోటి 50లక్షలతో జర్నలిస్టులకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, కోటి 71 లక్షలతో ఆర్టీసి బస్టాండ్ నిర్మాణం, 25లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్‌హాల్, 25లక్షలతో అయ్యప్పగుడి, 30లక్షలతో పెద్దమ్మ గుడి, గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, 30లక్షలతో మార్కండేయ ఆలయం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో శంకుస్థాపనలు చేసి రైతు వేదిక ప్రాంగణంలో 69 లక్షల 85 వేలతో నిర్మించిన వివిధ కుల సంఘాల వననాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం చదువుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యాసంస్కరణలు చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం, రైతు సంక్షేమ తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుపరచడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుందని రాష్ట్ర పురోగతిని చూసి అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల వారు రాష్ట్రంలో ఇలాంటి పథకాలు అమలు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు పరుచనుందని పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను కొనసాగించేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన విద్య, వైద్యం రైతు సంక్షేమం కుల సంఘాల అభివృద్ధి అన్ని మతాలకు అన్ని కులాలకు సమాన గౌరవం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేటిఆర్‌తో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీలు, పాడికౌషిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఒడితల సతీష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ డా. సుధీర్‌కుమార్, డా.తాటికొండ రాజయ్య, నన్నపనేని నరేందర్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచ్ ఎంపిపి, జడ్పిటిసి అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆన్‌లైన్ మూల్యాంకనానికి విద్యార్థుల సుముఖత

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో 407 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ప్రతి స ంవత్స రం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు సుమారు 5 లక్షలకంటే ఎక్కువ మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుంటారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి లక్షల సంఖ్యలో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. సదరు మూల్యాంకనాన్ని సమర్ధవంతంగా, పకడ్బందీగా అమలు చేసేందుకు ఇప్పటి నుండే చర్యలు చేపట్టారు. టెండర్లను కూడా ఆహ్వానించిన సంగతి తెలిసిందే. వార్షిక పరీక్షల సమయం దగ ్గ ర పడుతుండడంతో ఆన్‌లైన్ మూల్యాంకనం అమలుకు చర్యలు, ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మూల్యాంకనానికి ఎక్కువ శాతం మంది లెక్చరర్లు, విద్యార్థులు సుముఖతను వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరిలో ఇంటర్మీడియెట్ సైన్స్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 15 నుండి అన్ని కోర్సుల విద్యార్థులకు థియరీ పరీక్షలు ప్రారంభమవుతాయి. దీంతో ఆన్‌లైన్ మూల్యాంకనంపై ప్రత్యేక దృష్టిసారించారు. మూల్యాంకనంలో లోపాలు తలెత్తకుండా సమర్ధవంతంగా అమలు చేయాలని పలువురు కోరుతున్నారు. లేని పక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, రాజకీయ పక్షాల నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్ మూల్యాంకనం విజయవంతంగా అమలు చేయాలనేదే ఇంటర్ బోర్డు ఉన్నతాధికారుల ప్రధాన లక్ష్యం. ఆఫ్‌లైన్ మూల్యాంకనంలో పలు అక్రమాలు, అవకతవకలు గతంలో చోటుచేసుకోవడంతో విద్యార్థులు నష్టపోయారు. అధికారులు కూడా విమర్శలపాలయ్యారు. దీంతో అత్యంత పకడ్బందీగా మూల్యాంకనం జరిగేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఆఫ్‌లైన్ మూల్యాంకనంతో ఖర్చు పెరగడంతో పాటు జవాబు పత్రాల మూల్యాంకనంలో జాప్యం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో లోపాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఆన్‌లైన్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. సైన్స్ కోర్సుల జవాబు పత్రాలను మినహాయించి ఈ విద్యా సంవత్స రం మిగిలిన కోర్సుల జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో చేసేందుకు అధికారులు టెండర్లను కూడా ఆహ్వానించారు. ఈ విద్యా సంవత్స రం మొదటగా 35 లక్షల జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేందుకు నిర్ణయించి అందుకు అనుగుణంగా టెండర్లు పిలిచారు. బార్‌కోడ్ ఆధారంగా జవాబు పత్రాలను స్కాన్ చేసి వాల్యుయేటర్లకు పంపించి మూల్యాంకనం చేయడం ఈ విధానం ప్రత్యేకత. రెగ్యులర్, వృత్తి విద్యాకోర్సులు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ విదా ్యర్థుల జవాబు పత్రాలు కూడా ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయనున్నారు. ఈ విద్యా సంవత్స రంలో మూల్యాంకనం ప్రారంభించి 2024-25 విద్యా సంవత్స రంలో అన్ని కోర్సుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సాంకేతిక విద్యామండలి, పాలిటెక్నిక్ సెమిస్టర్ జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో కొనసాగుతుంది. బిఆర్ అంబేద్కర్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో కొంత కాలంగా ఆన్‌లైన్ మూల్యాంకనం చేస్తున్నారు. వాల్యుయేటర్లు ఎక్కడి నుండైనా వాల్యుయేషన్ చేయవచ్చు. అవకతవకలకు ఆస్కారం లేకుండా జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా చేసే అవకాశ ం ఉంటుంది. ఓటిపి ఆధారంగా స్కాన్ చేసిన జవాబు పత్రాలను వ్యాల్యుయేషన్‌కు పంపిస్తారు. ఈ క్రమంలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకునే అవకాశం ఉండదని అధికారులు పేర్కొనడంతో ఎక్కువ శాతం మంది విద్యార్థులు, అధ్యాపకులు సుముఖత చూపుతున్నారు. ఎంత మేరకు అమలవుతుందో వేచి చూడాలి.

# మత్స్యకారుల జీవనోపాధికారికి ప్రత్యేక ప్రణాళికలు

## -కొత్తగూడెం జిల్లా

## మత్స్యశాఖ అధికారి వీరన్న

**భద్రాచలం, ప్రభాతవార్త :**

చేపల పెంపకంతో జీవనోపాధి పెంపొందించుట కొరకు, గిరిజన సొసైటీ ఏర్పాటు చేసుకుని చేపలు పట్టి జీవించడం కొరకు రూ.1,62,500 విలువగల మెటీరియల్ను పంపిణీ చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ప్రాజెక్ట్ అధికారి అందుబాటులో లేనందున తాను మత్స్య శాఖ సొసైటీ గ్రూపులకు మెటీరియల్ అందించడం జరిగగిందని అన్నారు. టేకులపల్లి, ఇల్లందు, అశ్వరావుపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మణుగూరు, బూర్గంపహాడ్, పినపాక మండలాల నుండి 14 సొసైటీలు 25 గ్రూపులకు 250 మంది చేపలు వృత్తితో జీవనాధారం పొందుతున్నందున వారికి గ్రూప్ సభ్యులకు బట్టి రూ.13వేలు విలువ గల మెటీరియల్ ఇసురు వల, గ్రేట్ వల, తెప్పలు, గ్రూప్‌కి రెండు సెట్లు చొప్పున అందించడం జరిగిందని తెలుపుతూ ఈ సొసైటీల పనితీరును బట్టి త్వరలో వీరికి మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన అన్నారు. అనంతరం గ్రూప్ సభ్యులకు మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో భార్గవ్, శంభో, షఫరీస్ అసిస్టెంట్, ఏం.మంగరాజు, అనిల్, సహాయ సిబ్బంది, సొసైటీ సభ్యులు తదితరులు పాలొన్నారు.



# నేడే మండెమిలిగే పండుగ

(మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా ఊరిలోని సమ్మక్క గుడిని మంచినీటితో శుద్ధి చేసి పసుపు కుంకుమలు పెట్టి దేవత గద్దెను అలంకరిస్తారు.ఈ క్రమంలో సారలమ్మ పూజారులు కాక సారయ్య ఆధ్వర్యంలో పూజారులు శ్యాంకుమార్, కిరణ్‌కుమార్, సాంబయ్య, అమృత గుడిని శుద్ధి చేసి సారలమ్మ ప్రధాన పూజారి ఇంటి నుండి దేవత సామాగ్రిని డోలు వాయిద్యాలతో గుడికి చేర్చుతారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీంతో సమ్మక్క మినీ జాతర పండుగ రెండవ ఘట్టం పూర్తి అవుతుంది. ఫిబ్రవరి 1,2వ తేదీలలో మూడవ ఘట్టమైన సమ్మక్క పండుగను నిర్వహించనున్నారు. సమ్మక్క సారలమ్మకు కుమారులు, కుమార్తెలు అయిన దొడ్ల నుండి గోవిందరాజు, పూలగొండ్ల నుండి పగిడిద్దరాజు, దేవతలను పూజారులు మేడారం తరలిస్తారు. డోలు వాయిద్యాలతో, బుధవారం రోజు సాయంత్రం గద్దెకు చేర్చుతారు. గురువారం రోజున సమ్మక్క తల్లి చిలకల గుట్ట నుండి ఆగమనం రోజు అయినందున సమ్మక్క పూజారి ఇంటి నుండి తల్లిని డోలు వాయిద్యాలతో గద్దెలకు చేర్చుతారు. ఇది మినీ జాతర అసలైన పండుగ.

# మేడారం రోడ్డు ఎంతబాగుందో..!

### ఎక్స్‌లెంట్ నెక్లెస్ రోడ్డు నిర్మాణం
### పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న అధికారులు
### రోడ్డు నిర్మాణాన్ని పటిష్టంగా చేపిస్తున్న కాంట్రాక్టర్
### శివారం సాగర్ చెరువు నుండి మేడారం ఊరిలోకి
### వన్నె తగ్గని క్వాలిటీతో నిర్మాణం పనులు
### తాడ్వాయి అర్చి గేటు నుండి జిన్నెలవాగు దాక
### గతేడాది రోడ్డు నిర్మాణం
### ఇదే కాంట్రాక్టర్ మేడారం రోడ్డును నిర్మిస్తున్న వైనం



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

మేడారం రోడ్డు ఎంతో బాగుందో అని మేడారం వచ్చే భక్తులు కొనియాడుతున్నారు. మేడారంలోని శివారం సాగర్ చెరువు వద్ద నుండి గ్రామంలోకి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రోడ్డు నిర్మాణానికి గాను నిధులు మంజూరు చేశారు. వారం రోజులుగా బిటీ రోడ్డు నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. రోడ్డు నిర్మాణం చూస్తే ఎక్స్‌లెంట్‌గా ఉందని, నెక్లెస్ వలెనే రోడ్డు నిర్మాణ పనులు మెరుపులు మెరుస్తున్నాయని అంటున్నారు. పనులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు నిర్మాణాన్ని పటిష్టంగా చేపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్ మాత్రం రోడ్డు పనుల వెమ్మట్టుండి రోడ్డును చేపట్టడం అభినందనీయమని అంటున్నారు. శివరాం సాగర్ చెరువు నుండి మేడారం ఊరి లోకి చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ఎంత మాత్రం వన్నె తగ్గకుండా క్వాలిటీగా చేస్తున్నారని ప్రయాణికులు అంటున్నారు. తాడ్వాయి అర్చి గేటు నుండి జిన్నెలవాగు దాక గతేడాది బీటీ రోడ్డు నిర్మించారు. పనులను నాణ్యతగా చేయడం వల్ల ఇప్పటికే రోడ్డు మార్గం పాడవ్వకుండా ఉంది. ఇదే రోడ్డును చేపట్టిన కాంట్రాక్టర్ మేడారం రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్నారు.

# ఖమ్మం డీసీసీబీ మాజీ డైరెక్టర్ మృతి

**భద్రాచలం ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా టీడీపీ వ్యవస్థాపక నాయకుల్లో ఒకరు, ఖమ్మం జిల్లా కేంద్ర సహాకార బాంక్ బాజీ డైరెక్టర్ పాటిచిన్న వెంకటేశ్వర్లు(93) సోమవారం అర్ధరాత్రి 12:30 గంటలకు అనారోగ్యంతో భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం అస్వస్థతకు గురైన పిటి చిన్న వెంకటేశ్వర్లు భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. చిన్న వెంకటేశ్వర్లు మృత దేహానికి స్వగ్రామం ఎటపాకలోని వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలుసుకుని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ తాళ్ళూరి బ్రహ్మయ్య, సీపీఐ, సీపీఎం, టీడీపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు న్యావాదులు పలువురు ప్రముఖులు చిన్న వెంకటేశ్వర్లు మృతదేహం వద్ద పూల మాలల వేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతో ఉన్న జ్ఞాపకాలు పంచుకున్నారు.

# అభివృద్ధిలో 'రోల్ మోడల్ ' గా సత్తుపల్లి మున్సిపాలిటి

- కార్పొరేషన్‌ను తలపించే విధంగా మున్సిపాలిటీ అభివృద్ధి
-సత్తుపల్లికి తలమానికం 'నూతన మున్సిపాలిటీకార్యాలయం'
- మూడేళ్లలో రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు





సత్తుపల్లి, జనవరి 31, (ప్రభాతవార్త): రాష్ట్రంలోనే సత్తుపల్లి మున్సిపాలిటీని అభివృద్ధిలో 'రోల్ మోడల్' గా తీర్చి దిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ, సహకారాలతో యువ నాయకుడు,



మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ నడుం బిగించారు. మున్సిపల్ చైర్మన్‌గా మహేష్ పదవి చేపట్టి మూడు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ మూడేళ్ల కాలంలోనేరూ.35 కోట్లతో మున్సిపాలిలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైన్స్, వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారికి అవసరమైన పనులు చేవడుతూ ప్రజా నాయకుడిగా అన్ని వర్గాల ప్రజలలో తనదైన శైలిలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ,సహకారాలతో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో రాష్ట్రంలో నే అగ్రగామిగా నిలపాలని చైర్మన్ మహేష్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.మున్సిపల్, ఐటీశాఖ మాత్యులు కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ, సహకారాలతో కోట్లాది రూపాల నిధులతో అభివృద్ధిలలో కార్పొరేషన్‌ను మించి మున్సిపాలిటీని మహేష్ తీర్చి దిద్దారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని యువనాయకుడు, చైర్మన్ పదవిని చేపట్టిన దగ్గరి నుంచి పట్టణంలో డివైడర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు రంగు రంగురంగులతో సెంట్రల్ లైటింగ్ మరియు సత్తుపల్లికే తలమానికంగా ఉండే విధంగా నూతన మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆవరణలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఏర్పాటుమరియు నాలుగు చిహ్నాల అశోక చక్రం, కార్యాలయం పక్కనే వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌తో పాటు పట్టణంలో ఐలవ్‌యు సత్తుపల్లి అని ఎంట్రన్స్‌లో నేమ్ బోర్డును ఏర్పాటు చేసి ఈ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తూ ఓ రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు మహేష్ శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అభివృద్ధి పనులు శాశ్వతంగా పదుగురికి గుర్తుండి పోయేలా యువ చైర్మన్



కంకణం కట్టుకున్నారు.

రూ. 35 కోట్లతో చేసిన అభివృద్ధి పనులు : మున్సిపల్ చైర్మన్‌గా మహేష్ బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుండి స్థానిక ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో పురపాలక మంత్రి కేటీఆర్ అడిగిన వెంటనే రూ. 35 కోట్లు విడుదల చేయడం జరిగింది. అట్టి నిధులైన రూ. 3 కోట్లతో (బీఆర్‌జీఎఫ్, బిపిఎస్ అండ్ ఎల్ ఆర్ఎస్, పియుఎఫ్ఐడిసి) , రూ. 4 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు, రూ. 1 కోటి రూపాయలతో పట్టణ ఎంట్రన్స్‌లో వైకుంఠదామం నిర్మాణం, మున్సిపాలిటీకి దీర్ఘకాలిక సమస్య అయిన డంపింగ్ యార్డు ఏర్పాటు నిమిత్తం కొమ్మేపల్లిలో రూ. 1 కోటి 17 లక్షలతో స్థలం కొనుగోలు, మున్సిపాలిటీ ఆవరణలో రూ. 12 లక్షలతో 100 అడుగుల జాతీయ ఏర్పాటు, రూ. 9లక్షలతో కార్యాలయం ఎదురుగా జాతీయ చిహ్నం ఏర్పాటు, వేంసూరు రోడ్డులోని అర్బన్ పార్కులో రూ. 7 లక్షలతో సోలార్ సిస్టం లైటింగ్, రూ. 3 లక్షలతో బేంచీల ఏర్పాటు, పట్టణంలో 23 వార్డులలో రూ. 22. 62 కోట్లతో సీసీ రోడ్లు, మరియు డ్రైన్స్ నిర్మాణ పనులు, రూ. 15 లక్షలతో వాల్ పేయింట్లు, పారిశుధ్య నిర్వహణ కోసం రూ. 1 కోటి 83 లక్షలు వెచ్చించి వాహనాలు కొనుగోలు, రూ. 20 లక్షలతో డీఆర్‌సిసి సెంటర్ మరియు వర్మి కంపోస్ట్ షెడ్ ఏర్పాటు చేయడ జరిగింది.

**రానున్న రెండేళ్లలో చేపట్టనున్న పనులు :** మున్సిపాలిటీలో ఈ మూడేళ్ల కాలంలో ప్రజా అవసరాలు మరియు సంక్షేమ పథకాలు 70 శాతం పూర్తి చేయడం జరిగిందని మిగిలిన 30 శాతం పనులు సీఎం కేసీఆర్ ఖమ్మం వచ్చిన సందర్భంగా రూ. 30 కోట్లు అభివృద్ధి పనులకు విడుదల చేశారని, అ ట్టి నిధులతో రానున్న రెండేళ్ల కాలంలో మిగిలిన 30 శాతం పనులు పూర్తి చేస్తామని సోమవారం ప్రభాత వార్తకు చెప్పారు. నూతనంగా మంజూరైన 26.50 కోట్లు టెండర్ దశలో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో మంజూరు చేయించిన రూ. 36 కోట్లు పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులకు, సామూహిక అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ప్రజలకు అందుబాటులో ఉండి ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో పాలకవర్గం కృషి, మున్సిపల్ సిబ్బంది సహాయ, సహకారాలతో మున్సిపాలిటీని అభివృద్ధిలో సుందరంగా తీర్చి దిద్దుతానని చైర్మన్ మహేష్ చెప్పారు.

# పేదింటి ఆడబిడ్డలకు సిఎం కెసిఆర్ పెద్దన్న

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో గొప్పగా పెళ్లిళ్లు
## రైతుల శ్రేయస్సుకోసం రూ.50వేల కోట్లు
## అభివృద్ధి,సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం
## ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

కామేపల్లి, (ప్రభాతవార్త): అభివృద్ధి,సంక్షేమంలో యావత్ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియహరిసింగ్‌నాయక్, ఎంపిపి బానోత్ సునీతరాందాస్,రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య,సొసైటీ చైర్మెన్లు ధనియాకుల హనుమంతరావు,తీర్దాల చిదంబరరావు అన్నారు.కామేపల్లి రైతు వేదికలో 68 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.6807888 చెక్కులను ఎమ్మెల్యే హరిప్రియ మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం తాహాశీల్దార్ కోట రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు



సిఎం కెసిఆర్ పెద్దన్న అన్నారు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో పేద ఆడబిడ్డల పెళ్లిలు కూడా గొప్పగా జరుగుతున్నాయని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.సీసీ, బిటీ రోడ్లను పూర్తిస్థాయిలో నిర్మించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.రైతులకు ఆర్థిక సహాయం కోసం సంవత్సరానికి ఎకరానికి రూ.10వేలు



అందిస్తుందని,వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ చేసి ఆదుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోట రవికుమార్,ఎంపిడివో పివిఎన్ఎన్ గుప్తా,సర్పంచ్ అజ్మీరా రాందాసునాయక్, ఎంపిటిసిలు గుగులోత్ గబ్రునాయక్ ,సునీత,కొత్తలింగాల ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,ఆర్ఐలు ఆలీ అక్బర్, మౌనిక,సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు, బిఆర్ఎస్ నాయకులు వడియాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలయ్యే వరకు బదిలీలు చేపట్టొద్దు

చిట్యాల రూరల్, జనవరి 31 (ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేదీ నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల బదిలీలు చేపడితే విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని మధుయాష్కీ యువసేన రాష్ట్ర కన్వీనర్ బత్తుల మల్లేష్‌గౌడ్ అన్నారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు వేసవి కాలంలో చేయాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని వృద్ధురాలు మృతి

పెనుబల్లి, జనవరి 31, (ప్రభాతవార్త)

ఉరి వేసుకుని వృద్ధురాలు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగదేవిపాడు గ్రామానికి చెందిన భారతి రాధమ్మ (70) కుమారుడు ఇటీవలే మృతిచెందాడు. తన కోడలు తన భర్త చనిపోవడంతో పుట్టింటికి వెళ్ళిపోయింది. ఇంట్లో ఒంటరైన రాధమ్మ మనస్థాపానికి గురై మంగళవారం తన ఇంటి ఆవరణలోని చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందింది. స్థానికుల సమాచారంతో వియం. బంజర్ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు



తల్లాడ, జనవరి 31, (ప్రభాతవార్త)

తల్లాడకు చెందిన ప్రముఖ వ్యాపారి దారా విష్ణుమోహన్‌రావు మాతృమూర్తి దారా సుబ్బమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే తల్లాడకు చెందిన నరాల కృష్ణారెడ్డి ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేసుకోగా వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటీసీ దిరిశాల ప్రమీల, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దిరిశాల దాసూరావు, దుపాటి భద్రరాజు, డి. వెంకట్‌లాల్, గుండ్ల వెంకటేశ్వర్లు, జివిఆర్, పెరిక నాగేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పాలెపు రామారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో 'హనుమాన్ చాలీసా'

సత్తుపల్లి, జనవరి 31, (ప్రభాతవార్త):

స త్తుపల్లి ప ట్టణంలోని వేంసూరు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ మెట్ట ఆంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం వేంసూరు మండలం, కందుకూరు గ్రామానికి చెందిన శ్రీ శ్రీనివాస హనుమాన్ చాలీసా భక్త బృంధం హనుమాన్ చాలీసా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 108 సార్లు హనుమాన్ చాలీసా పఠించారు. భక్త బృంధం ఒగ్గు సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ నర్సమ్మ, జగ్గవరపు చంద్రకళ, సూర్యప్రకాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్త బృంధానికి మెట్ట ఆంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు మాధురి మధు, మరియు కమిటీ బాధ్యులు వారికి ప్రత్యేక స్వాగతం పలికి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## నేటి నుండి ధ్వజస్థంభ ప్రతిష్ట ప్రత్యేక పూజలు

మధిర, జనవరి 31, (ప్రభాతవార్త) :



కాశీ పవిత్రత కలిగిన మధిర మృత్యుంజయ స్వామి ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట ఉపాలయాల విగ్రహాల ప్రతిష్టకు సంబంధించి ప్రత్యేక పూజలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1 నుండి ప్రతిష్ట జరుగు 5వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలలో వైదిక ఆగమణ శాస్త్ర పండితులు ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని ఉన్నారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు తెలిపారు. దేవస్థానంలో ధ్వజస్థంబం స్వామివారి విగ్రహాల ప్రతిష్ట ఆదివారం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ ఆదివారం ఉదయం 9:39నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ట విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని తర్వాత చారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయంలో 5రోజుల పాటు నిర్వహించనున్న పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# పరకాల వార్త

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే ఆరూరి ఆర్థిక సహాయం

పర్వతగిరి, జనవరి 31, ప్రభాతవార్త



ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ట్రస్టు ద్వారా పర్వతగిరి మండలంలో పదవతరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు భోదించే సమయంలో ఉదయం సాయంత్రం స్నాక్స్ అందించడానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ద్వారా అందించబడిన డబ్బులను ఎంపిపి, గౌరవ వైస్ ఎంపిపి సమక్షంలో హైస్కూల్ హెచ్‌ఎంలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఎస్‌వో, ఎంఇవో ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, నోడల్ ఆఫీసర్, జి.లింగారెడ్డి, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు సిహెచ్ రమేష్, బాబు, ఎండి. జలీల్, ప్రేమ్‌ప్రసాద్, రాములు, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపి

రాయపర్తి, జనవరి 31, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, సోదరుడు ఎండి అస్గర్ కుమారుడు ఎండి అశ్రఫ్‌పాషా వివాహ వేడుకల్లో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మండల కోఆప్షన్ మెంబర్ అశ్రఫ్‌పాషా, టీఎన్జీవో నాయకులు రవీందర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, వార్డు మెంబర్ బల్లెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాగా లేదు... టికన లేదు

### బాలుర గురుకులం సమాచరమైంది

### భయంతో చదువు మానేస్తున్నారు

పరకాల- ప్రభాతవార్త

ఎలాంటి భూ వసతి, భవన నిర్మాణం లేకుండానే పరకాల ప్రాంతానికి బాలుర గురుకుల ప్రాథమికోన్నత, కళాశాల మంజూరైంది. గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతో ఆరేళ్ల క్రితం పరకాలకు గురుకుల కళాశాల మంజూరైంది. ఆ సమయంలో భవనం దొరకపోవడంతో తొలుత పరకాలలోని సాయిబాబా గుడి సమీపంలో గురుకులం ప్రారంభించారు. కొన్నాళ్లపాటు ఇక్కడ నిర్వహించారు. తర్వాత ఒగ్లాపూర్ దర్గా సమీపంలో మార్చారు. అక్క కొన్నాళ్ల కొనసాగించారు. అక్కడ నుంచి గీసుగొండ ప్రాంతంలోని మచ్చాపూర్‌కు తరళించారు.ఆ గురుకులంలో ఆరు నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు సుమారు 630 మంది ఉంటారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా బాలుర గురుకులం సంచార గురుకులం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల చదువును మాన్పించి ఇంటికి తీసుకువచ్చామని కొందరు తల్లిదండ్రులు తెలిపారు. ఆ గురుకులంలో నియామక బోధకులు లేరని, నియమించుకున్న వారిచే చదువు చెప్పిస్తున్నారని వారు చెప్పారు. కొందరైతే టీసీలు కూడా తీసుకోకుండా చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మచ్చాపూర్‌లోని అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకులంలో ఎలాంటి వసతులు లేవు. దాంతో విద్యార్థులు అక్కడ చదువుకోవాలంటేనే విరక్తి పుడుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవని అంటున్నారు. కాగా మచ్చాపూర్‌లో కొనసాగుతున్న గురుకుల భవనానికి అద్దె నెలకు రూ.3.50లక్షలు మాత్రమేనని ఎద్దేవాచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పరకాలకు మంజూరైన బాలుర గురుకులాన్ని పరకాలలోనరే భవనాన్ని నిర్మించి నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సాంఘీక సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి చర్యలు తీసుకొని భవన నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

# ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో రావుపద్మ

పరకాల, జనవరి 31, ప్రభాతవార్త



బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కోరారు. మండళవారం పరకాల పట్టణంలోని జిఎస్ఆర్ గార్డెన్స్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశాలు జరిగాయి. తొలుత రావు పద్మ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి. బంగారు శృతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం రావు పద్మ మాట్లాడుతూ 1967లో పరకాలలో జన సంఘ్ ఎమ్మెల్యే, హన్మకొండ ఎమ్మెల్యే, ఎంపీ, గ్రేటర్ వరంగల్ దమేయర్ గెలవడంతో పాటు తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కైవసం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణలో 2018 అసెంబ్లీలో ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే గెలిచినా, నిరాశ చెందక నిరంతరం అధికార టిఆర్ఎస్‌తో పోరాడుతూ మరో వైపు పార్టీని బూత్ స్థాయిలో పార్టీ పటిష్టత కొరకు పార్టీ నాయకులు, కార్యకర్తల నిరంతరం కృషి వల్ల దుబ్బాక, హుజురాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో గెలువడమే కాక గ్రేటర్ వరంగల్ హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లలో గణ విజయం సాధించి తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రధాన ప్రతిపక్ష శక్తిగా బిజెపి అవతరించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణలో కేసిఆర్ ఎన్నో ఆశలు కల్పించి ధికారంలోకి వచ్చి అవినీతి కుటుంబ పరిపాలన గాక రాష్ట్రాన్ని అప్పుల మయంగా చేసి ప్రజలకు గుదిబండగా మారిన ప్రభుత్వాన్ని దించడానికి ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ నానాటికీ క్షీనిస్తున్న సమయంలో రాష్ట్రంలో పార్టీ అంతర్గత కలహాలతో, గెలిచిన వారు కేసిఆర్‌కు అమ్ముడుపోవడం వల్ల తమ స్థాయి మూడవ స్థానానికి చేరుకుందని తెలిపారు. తెలంగాణలో నేటి రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అధికారమే లక్ష్యంగా కేంద్ర పార్టీ వ్యూహాత్మకంగా అచితూచి అడుగులు వేస్తుందనీ, 2023లో బిజెపి తెలంగాణలో అధికారం చేపట్టడం తథ్యమన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి డాక్టర్. వి.మురళీధర్‌గౌడ్, మాజీ మంత్రి గుండె విజయరామారావు, మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర నాయకులు కన్నబోయిన రాజయ్య, గురుమూర్తి, శివకుమార్, గుజ్జు సత్యనారాయణరావు, కాచం గురుప్రసాద్, డా.పెసరు విజయందర్‌రెడ్డి, డా.సంతోష్, మేఘనాథ్, చిలుక విజయరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందంగౌడ్, ఆర్‌పి.జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, వివిధ అసెంబ్లీ కన్వీనర్లు మల్క ప్రసాద్, కందగట్ల సత్యనారాయణ, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, కార్పొరేటర్లు రావుల కోమల, కిషన్, గుజ్జుల వసంత, మహేందర్‌రెడ్డి, రవినాయక్, కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, దామెర సర్పంచ్ జిల్లా అధ్యక్షులు గురిజాల శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలి

### -బిజెపి నాయకుల ఆందోళన

రాయపర్తి, జనవరి 31, ప్రభాతవార్త



వినియోగదారులపై విధిఉస్తున్న ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని బిజెపి నాయకులు కుందురు మహేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రబుత్వాన్ని డిమాండ్ మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం ముందు బిజెపి నాయకులు ఆందోలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు సీఎం కేసిఆర్ రైతుల ఓట్లను పొందడం కోసం చేసిన అతి ముఖ్యమైన వాగ్ధానము ఉచితంగా 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తానని చెప్పడం ఆ విధంగా చేసిన వాగ్ధానాన్ని తుంగలో తెక్కి ఈ రోజు రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడడానికి వారి పంటలను నష్టపోవడానికి కారణమవుతున్న ఈ విద్యుత్ కోతలను రాష్ట్ర ప్రభుత్వమే నివారించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం యాసంగి సీజన్లో అనేక రకాల కష్టనష్టాలకు ఓర్చి వారి కున్న అతి కొద్ది వనరులతో ధైర్యం చేసి వరి, మొక్కజొన్న పత్తిలాంటి పంటలను అతి కష్టం మీద పండిస్తూ ఉంటే ఈ విద్యుత్ కోతలతో రైతులను ఏ రాష్ట్ర ప్రభుత్వం నరకయాతన పెడుతుందని వారు దుయ్యబట్టారు. అదేవిధంగా సాధారణ గృహ అవసరాల కోసం వినియోగించుకునే విద్యుత్‌పై ఏసీడీని వినియోగదారులకు అవగాన లేని అదనపు చార్జీలను మోపి నిరుపేదలైనటువంటి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. విద్యుత్ డిస్కంలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వారికి రావలసిన బకాయిలను వసూలు చేసుకునే దమ్ము ధైర్యం లేక రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద వినియోగదారుల నుండి ముందస్తు అడ్వాన్స్ విద్యుత్ చార్జీలను వినియోగించిన విద్యుత్ రీడింగ్ కన్నా ఐదు పది రెట్లు ఎక్కువగా వేసి వసూలు చేయడం అంత్యంత దారుణని అన్నారు. ఏదైతే ఎలక్షన్ సమయంలో వారు హామిలు ఇచ్చారో ఆ హామీలు తూచా తప్పకుండా పాటించాలని, లేదంటే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా శాఖ ఆదేశాల మేరకు మండల శాఖ నుంచి చాలా పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిటూరి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్, పట్టణ ఉపాధ్యక్షులు గిరిప్రసాద్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళలో ఆనందం నింపడం కోసమే కంటివెలుగు

### మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, జనవరి 31, ప్రభాతవార్త



పేదల కళ్లలో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమం అని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేండో విడుత కంటి వెలుగు కార్యక్రమం విలీన గ్రామం రాజుపేట మున్సిపల్ ఆరవ వార్డులో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషాంజన్‌స్వామి, స్థానిక కౌన్సిలర్ దామెర మొగిళితో కలిసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు, ఉచితంగా అద్దాలు, మెసిసిన్స్ అంజేస్తారని, తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు. కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిచూపు సమస్యలతో బాదపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 25 శాతం మంది ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, శుక్లాలు 43 శాతం, బాల్యంతో అందత్తం నాలుగు శాతం, నెలలు నిండని శిశువులకు నాలుగు శాతం, డయాబెటిస్ రెటినోపతి ఏడు శాతం, చూపు మందగించడం మూడు శాతం నీటి కాసులు ఏడు శాతంతో బాదపడుతున్నారనీ, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా కంటి వెలుగు పథకం ఒకటని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ అందత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ టి.శేశంజన్‌స్వామి, వార్డు కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, పోరాండ్ల సంతోష్, గొర్రె స్రవంతి రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్‌కుమార్, అడుప రాము, పసుల లావణ్య రమేష్, మార్క ఉమాదేవి, రగుపతిగౌడ్, చందుపట్ల సుజాత సాయి, తిరుపతిరెడ్డి, పాలకుర్తి గోపి, ఏకు రాజు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ గంజి వెంకట్‌రెడ్డి, సిబ్బంది, వైద్యురాలు డాక్టర్ అనూహ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి కాముకదేశం భారతదేశం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :

శాంతి కాముకదేశం భారతదేశం అని వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ దాచేపల్లి సీతారాం అన్నారు. జిల్లా వాసవిక్లబ్ రీజియన్ నాల్గవ రీజియన్ చైరనమన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ సారథ్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 2కెరన్‌కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జాతిపిత నెరిపిన సిద్ధాంతం సత్యం, అహింసతోనే ఏదైనా సాధ్యం అన్నారు. నేటి ప్రపంచం ఎదురుకుంటున్న సమస్యలకు కేవలం శాంతిమాత్రమే సమాధానం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వాసవిక్లబ్ రీజియన్ నాలుగు బాధ్యులును అభినందించారు. గౌరవ అతిథిగా వాసవిక్లబ్ జిల్లా వైస్‌గవర్నర్ గంపా సాంబమూర్తి మాట్లాడుతూ విశ్వమానవుడు మహాత్మాగాంధీ అని ఆయన బోధనలు నేటికి




అవసరం అన్నారు. అంతకుముందు వరంగల్ చౌరస్తానుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ వరకు నిర్వహించిన 2కె రన్‌కు రీజియన్ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ జెండా ఊపి ప్రారంభించారు. సభ్యులు జాతిపిత మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇరవైమంది మున్సిపల్ కారినమకులకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ లోని వాసవిక్లబ్ వరంగల్, వాసవిక్లబ్ అభ్యుదయ, వాసవిక్లబ్ ప్రతాపరుద్ర, వాసవిక్లబ్ కెసిజీఎఫ్ డాక్టర్ సభ్యులతోపాటు ప్రొ.గుంటూరు వెంకటనారాయణ, పల్లెర్ల వీరన్న, ఎర్రం శ్రీనివాసులు, రవ్వశివకుమార్, శ్రీరాం అశోక్, రాజశేఖర్, రమేష్‌బాబు, లవకుమార్, సోమాశ్రీధర్, సృజన్ పాల్గొన్నారు.

## అంకితభావం సమయపాలనతో ఉద్యోగిగా మంచి గుర్తింపు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :



అంకితభావం, సమయపాలనతో ఉద్యోగికి మంచిపేరు వస్తుందని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ నాల్గవ తరగతి ఉద్యోగి సిహెచ్.ప్రభాకర్ పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో ప్రసంగించారు. ఈసందర్భంగా ఉద్యోగి సిహెచ్.ప్రభాకర్‌ను శాలువా, బోకే, జ్ఞాపికతో సన్మానించారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ సంయోజకలుగా వ్యవహరించారు.

## గొల్లపల్లిలో పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభం

చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త



మండలంలోని గొల్లపల్లి గ్రామంలో పాఠశాల అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని రూపాయాలు 42లక్షలు మంజూరి అయ్యాయి. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బానోతు రమేష్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్‌లతో కలిసి నిర్మాణ పనులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరి అయ్యాయన్నారు. రానున్న రోజుల్లో తండాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రకాష్, సంబందిత ఇంజనీరింగ్ అధికారులు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు లాల్‌సింగ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం రోడ్డెక్కిన తండావాసులు

**-జాతీయ రహదారిపై రెండు గంటల పాటు స్థంబించిన వాహనాలు**

**- పోలీసులు సర్దిచెప్పడంతో శాంతించిన తండావాసులు**

నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త

త్రాగునీటి కోసం గత నాలుగు నెలలుగా అష్టకష్టాలను ఓర్చి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీళ్లతెచ్చుకుంటున్నామని దీనిపై సంబందిత ప్రజాప్రతినిధులకు పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఖాళీబిందెలతో జాతీయ రహదారిపై తండావాసులు ధర్నా నిర్వహించిన సంఘటన మండలంలోని రుద్రగూడెం జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. తండావాసుల కథనం ప్రకారం రుద్రగూడెం పెద్దతండాలో ఆరు బోరుబావులు ఉన్నప్పటికి అవిపాడై దాదాపు సంవత్సర కాలం గడుస్తున్నప్పటికి సంవత్సర కాలం గడుస్తున్నప్పటికి వాటిని రిపూర్ చేయించాల్సిన ప్రజాప్రతినిధులు రిపేర్ చేయించకుండా దాటవేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తండాకు రావాల్సిన మిషన్‌భగీరథ నీళ్లతో పాటు గ్రామంలోని నల్లాల భావి నీళ్లను గత నాలుగు నెలలుగా రావడం లేదని దీనిపై స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడంతో దాదాపు రెండు కిలో మీటర్ల దూరం వెళ్లి వ్యవసాయ బావి నుండి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యపై ఎవరికి చెప్పుకోవాలో తెలియక అదేవిధంగా ఎవరు పట్టించుకోవడం లేదని భావించి తాము ఖాళీ బిందెలతో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించామని వెంటనే మా తండాకు నీళ్ల సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తండావాసులతో మాట్లాడి శాంతింప చేయడంతో తండావాసులు ధర్నాను ఉపసంహరించుకొని శాంతించారు. ఈ తంతు దాదాపు రెండు గంటల పాటు సాగగా జాతీయ రహదారిపై రాకపోకలు స్థంబించి పోయాయి.






## కేయూ విశ్రాంత బోధనా అధ్యాపకుల నూతన కార్యవర్గం ఎన్నిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :



కేయూ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా ఆచార్య ఎ.సదానందం, కార్యదర్శిగా ఆచార్య వి.రవీందర్, కోశాధికారిగా ఆచార్య జి.వీరన్న, ఉపాధ్యక్షులుగా ఆచార్య ఎం.ఎర్రగట్టుస్వామి, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ వి.కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

## కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు కేయూఉద్యోగుల పాలాభిషేకం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :



కేయూలోని బోధనేతర సిబ్బంది జీతాలు పెంచినందుకు గాను సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఉద్యోగులలో నైపుణ్య ఉద్యోగులు, సెమీ నైపుణ్య ఉద్యోగులు, నైపుణ్యం లేని ఉద్యోగులు అనే మూడు కేటగిరిల వారిగా జీతాలు పెంచినందుకు కేయు ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్‌కు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుకు కేయూ పాలకమండలి సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డీఎల్‌సీఈ ఉద్యోగ సంఘం బాధ్యులు డాక్టర్ సుదయ్య, వేమన, గోపి, రమేష్, గౌస్‌పాషా, కుమారస్వామి, కొమురమ్మ, జయ, విజయ, జయప్రద, శ్రీనివాస్, రవి, రాజు, భాగ్యమ్మ, రమ, స్వామి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య టి.శ్రీనివాసరావు పదవీకాలం పొడగింపు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 31 ప్రభాతవార్త :



కేయూ రిజిస్ట్రార్‌గా సీనియర్ కామర్స్ ఆచార్యులు ఆచార్య టి.శ్రీనివాసరావును నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి 30వ తేదీన జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తలెఇపారు. ఆచార్య శ్రీనివాసరావు ఈ పదవిలో ఫిబ్రవరి 1వ తేదీనుంచి ఒక సంవత్సరం పాటు కొనసాగుతారని, ప్రస్తుతం ఆయన పదవీకాలం జనవరి 31వ తేదీన ముగియనుందన్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య టి.శ్రీనివాసరావును అభినందించారు.




# ఎసిబి పేరిట ప్రజలను దోచుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం

*నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త*

ఎసిబి పేరిట ప్రజలను దోచుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం. అదనపు విద్యుత్ ఛార్జీల వసూళ్లు నిలిపివేయకపోతే బషీర్‌బాగ్ తరహా ఉద్యమం నిర్వహిస్తామని సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులైన సామాన్య ప్రజానీకం పై ఎసిడి(అడ్వాన్స్‌డ్ కంజంప్షన్ డిపాజిట్) పేరిట వసూలు చేస్తున్న అదనపు విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకపోతే తెలంగాణ రాష్ట్రంలో బషీర్ బాగ్ తరహా విద్యుత్ ఉద్యమం నిర్వహించాల్సి వస్తుందని, నాడు చంద్రబాబు నాయుడుకు పట్టిన గతే నేడు కేసీఆర్ కూడా పడుతుందని సిపిఐ(ఎంఎల్) ప్రజా ప్రంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం నర్సంపేటలోని విద్యుత్ కార్యాలయం ముందు అదనపు విద్యుత్ చార్జీల



వసూళ్లను నిలిపివేయాలని, కోతలు లేకుండా రైతాంగానికి 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాను అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా జూనియర్ అకౌంట్ ఆఫీసర్ (జె.ఎ.ఓ) సంపత్‌కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర విద్యుత్ మండలికి 33 వేల కోట్ల రూపాయల బకాయిలను ఉన్నది. బకాయిలను ప్రబుత్వం నుండి రాబట్టుకోవలసిన రాష్ట్ర విద్యుత్తు మండలి అధికారులు ఈ లోటును భర్తీ చేసుకో వడానికి ప్రజల పైన డెవలప్మెంట్ పేరుతో విద్యుత్ చార్జీలు వసూలు చేస్తూ ప్రజలపై మోయలేని ఆర్థిక భారాలను మోపడం అత్యంత దుర్మార్గమని ఆక్షేపించారు. ప్రజల ఇండ్లలో ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు సైతం కాలిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏసీడి పేరిట వసూలు చేస్తున్న అధనపు విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహా రించుకొని, కోతలు లేకుండా రైతంగానికి నిరంత రాయంగా విద్యుత్ సరఫరాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు చిర్ర సూరి, మాడ అశోక్, అడ్డూరి రాజు, అల్వాల నరేష్, కొడెం సారంగం, ధార లింగన్న, కందిక రమేష్, ఎండి ఖలీల్, రాజేందర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన యువజన కాంగ్రెస్ పోరాటం

*నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త*



ఫలించిన యువజన కాంగ్రెస్ పోరాటం అని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ అన్నారు. మంగళవారం నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు వేముల ఇంద్రదేవ్, తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ అండ్ ఎస్ఐ అధ్యర్థుల రాత పరీక్షలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు తప్పిదం వల్ల అన్యాయం జరుగుతుంది అని అర్హత కలిగిన వారికి 7 మార్కులు కలపాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ధర్నాలు రాస్తారోకాలు ఎస్పీ కార్యాలయం ముట్టడి డీజీపీ కార్యాలయం ముట్టడి చివరగా గవర్నర్‌ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్‌కుమార్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మైపాల్ రెడ్డి, నల్లబెల్లి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ములకల మనీష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కముడి అశోక్, ప్రవీణ్, హరీష్, ప్రశాంత్, నాగ, భరత్‌రెడ్డి, దిలీప్, ఎల్లగౌడ్, భానుప్రకాష్, శ్రవణ్, శ్రీకాంత్, సాయి పటేల్‌పాల్గొన్నారు.

## హామీల అమలుకై వీఆర్ఏలు ఉద్యమానికి సిద్ధం

*చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త*



హామీల అమలు డిమాండ్ల సాధనకై వీఆర్ఏలు మరోసారి సమయత్తం అవుతున్నారు. గతంలో వీఆర్ఏలు నిరవదిక సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. 2017 ఫిబ్రవరిన ప్రగతి భవన్‌లో మొదటి సారి, 2020లో అలాగే, 2022లో ముచ్చటగా మూడు సార్లు సమస్యలను పరిష్కరి స్తామంటూ ముఖ్యమంత్రి హామి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే వీఆర్ఏలు నిరవదిక సమ్మె చేపట్టగా మునుగోడు ఎన్నికల సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి కేటీఆర్ చర్చలు జరిపి డిమాండ్ల సాధనకు హామి ఇచ్చారు. ఇదిగో వచ్చే అదిగో వచ్చే అంటూ ఎదురు చూస్తున్న వీఆర్ఏలు తీవ్ర నిరాషకు లోనయ్యారు.

**మౌన దీక్షకు వీఆర్ఏలు....**

కాగా హామీల అమలు హక్కుల సాధనకై మరోసారి ఉద్యమబాట పట్టేందుకు తాము సిద్దంగా ఉన్నామని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు శీలం రాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2వ తేదిల్లో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మౌన దీక్ష చేపడుతున్నామన్నారు. ఇందులో వీఆర్ఏలు అంతా ముందుకు వచ్చి దీక్షను విజయవంతం చేయాలన్నారు. రానున్న రోజుల్లో వీఆర్ఏల ఉద్యమ కార్చచరణ ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు అశోక్, రాజశేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్, శ్రీలత, జ్యోతి, ప్రసాద్, స్రవంతి, కాంతయ్య, మొగిళి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు విద్యుత్ చార్జీలను నిలిపివేయాలి

*నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవసాయ రంగానికి 24గంటల విద్యు త్‌ను అందించడంతో పాటు పేద ప్రజలపై అదనపు విద్యుత్ చార్జీల వసూళ్లను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ ప్రజా పంద ఆధ్వర్యంలో డిప్యూటి ఎఇ శిరీషకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నర్సంపేట డివిజన్ నాయకుడు కందిక రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులైన సామాన్య ప్రజానికంపై ఏసిడి పేరిట వసూలు చేస్తున్న అదనపు విద్యుత్ ఛార్జీలను తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతంగానికి 24గంటల నిరంతర విద్యుత్ అందజేస్తామని చెప్పిన హామి ఇచ్చిన ముఖ్యమంత్రి కనీసం కోతలు లేకుండా ఐదు గంటలు సైతం విద్యుత్‌ను అందించక పోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు గత నాలుగు సంవత్సరాల నుండి బకాయి పడ్డ 30వేల కోట్ల రూపాయలు చెల్లించకపోవడంతో విద్యుత్ మండలి అధికారులు ప్రజలపై ఏసిడి పేరుతో అదనపు బిల్లులు మోపుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగానికి ఇప్పిటికైనా కనీసం సమయపాలనను రైతులకు తెలిపి 9గంటల విద్యుత్‌ను అయినా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాపంద ఆధ్వ ర్యంలో రైతులకు అండగా ఉద్యమం చేపడుతామని ఆయన మెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నర్సింహస్వామి, బిక్షపతి, బిచ్చునాయక్, రాములు, యాకన్న, సారంగం, అశోక్, పాల్గొన్నారు.

## చాపలబండ గ్రామంలో విషాదఛాయలు

*దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త*



మండలంలోని చాపలబండగ్రామానికి చెందిన తోకల వినయ్‌రెడ్డి రోడ్డు ప్రమాధంలో మృతి చెందారు. దుగ్గొండి మండల ఆంధ్రప్రభ దినప్రతిక విలేఖరి తోకల శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు హన్మకొండ నయింనగర్‌లో ప్రమాధవశాత్తు రోడ్డు ప్రమాంలో మంగళవారం మృతిచెందారు. ఈయన మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అధి కారులు, ప్రజాప్రతి నిధులు నాయకులు వివిధ మండలాల విలేకరులు తరలివచ్చారు. మృతిని పట్ల సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## పంట ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

*నల్లబెల్లి, జనవరి 31, ప్రభాతవార్త*

15 గుంటల వరిపొలంను ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని గుండ్లపహాడ్ శివారు గాంధీనగర్‌లో చోటుచేసుకోగా బాదితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాదిత కథనం ప్రకారం మండలంలోని గుండ్లపహాడ్ శివారు గాంధీనగర్ గ్రామానికి చెందిన కూస ఆదిరెడ్డి అనే రైతు కుమారుడు, కూస గణేష్ అనే రైతు వరి పొలంలో ఇదే గ్రామానికి చెందిన కూస రామచంద్రు, కూస మంజుల అను వ్యక్తులు 15 గుంటల వ్యవసాయ పొలంలో వరిపంటను వారికి ఉన్న గొర్రెలు ఎడ్లతో ధ్వంసం చేయించి తమను నష్టపరిచారని వీరిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాదిత రైతు పేర్కొన్నారు. బాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు.

## తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్న భాస్కర్

*చెన్నారావుపేట, జనవరి 31, ప్రభాతవార్త*



పార్టీ వీడిన మండల నాయకుడు భుక్య భాస్కర్ తిరిగి కాంగ్రెస్ పార్టీకి చేరుకున్నారు. మండలంలోని పాపయ్యపేటకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ గత కొద్ది నెలల క్రితం బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కాగా భాస్కర్ మంగళవారం తిరిగి ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే బడుగు బలహీణ వర్గాల పేద ప్రజలకు సముచిత న్యాయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ కార్యకలాపాలు నచ్చకనే తాను బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దిన్, దర్మతండా ఉపసర్పంచ్ వీరాసింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య శంకర్, భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై జాగ్రత్తలు పాటించాలి

*దుగ్గొండి, జనవరి 31, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి, మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు ఆరోగ్య వంతంగా ఉంటే చదువుల్లో చురుకుదనంగా ఉంటారన్నారు. అనంతరం వ్యాదులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, సూపర్‌వైజర్ రవీందర్, ఏఎన్ఎంలు రోజమ్మ, విజయలక్ష్మి, కోమల, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఇళ్ల స్థలాలకు పట్టా హక్కులు కల్పించాలి

## పీవోకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపీ బాబురావు



ఏటూర్‌నాగారం, జనవరి 31, ప్రభాతవార్త: గోవిందరావుపేట మండలం, పస్ర నాగారం రెవెన్యూ శివారులోని సర్వే 109 ప్రభుత్వ స్థలంలో ఎస్టీ మరియు ఇతర వర్గాలకు చెందిన పేద ప్రజలు సుమారు 500 మంది గుడెసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అట్టి ప్రజలకు ప్రభుత్వం పట్టా హక్కులు కల్పించాలని కోరుతూ భద్రాచలం మాజీ ఎంపీ, అఖిలభారత ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ అధ్యక్షులు మిడియం బాబురావు మంగళవారం ఐటీడీఏ పీవో అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 109 సర్వే నెంబర్‌లో 10 ఎకరాల స్థలం 1985 నుంచి 2006 వరకు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉందని, ఇట్టి స్థలంలో పశువుల సంత (అంగడి) కొనసాగిస్తున్నారని ఇట్టి స్థలానికి కొంత మంది భూ స్వాములు దొంగ పట్టాలు పొంది అందులో ఉన్న బావిని పూడ్చి వేసి 10 ఎకరాల ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని, వారికి అక్రమ పట్టాలు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ 2022 జూన్ నెలలో ఇది ప్రభుత్వ భూమి అని ఐటీడీఏ పీవో ఇంచార్జిగా ఉన్నప్పుడు ఇట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వం వె ంటనే స్పందించి గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇళ్ల స్థలం ఉంటే 3 లక్షల 50 వేలు గృహ నిర్మాణానికి మంజూరు చేస్తామని ప్రకటించారని, వెంటనే వీరికి పట్టా హక్కులు కల్పించి గృహాలు నిర్మించుకునే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, ఎండి దావూద్, జ్యోతి, శారద, పద్మ, కృష్ణవేణి తదిరులు పాల్గొన్నారు.

## కేటిఆర్‌ను కలిసిన మానేశ్వర్ రావు

### ములుగు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని వినతి



ములుగు, జనవరి 31, ప్రభాతవార్త : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు మంగళవారం కలిశారు. కమలాపూర్ మండలం కేంద్రంలోని మహాత్మగాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాల ప్రారంభోత్సవానికి కేటిఆర్ రాగా టీచర్ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో మానేశ ్వర్ రావు కేటిఆర్‌ను కలిసి తమ బయోడేటాను అందజేశారు. తమకు ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కేటిఆర్‌ను కోరారు. మానేశ్వర్ రావు బయోడేటాను కేటిఆర్ పరిశీలించడంతో పీఆర్టీయుటిఎస్ సంఘం రాష్ట్ర నాయకులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, కమలాకర్ రావులు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంలు ఇచ్చిన రిప్రజెంటేషన్ లెటర్‌లను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో సత ్సంబంధాలు కలిగి ఉండాలని, ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజల అండదండలు పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు, పాఠశాలలో మౌళిక వసతులు కలి ్పంచేందుకు సిఎం కేసిఆర్ మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడతగా 770 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు చేపుడుతున్నారని ఆయన తెలిపారు. కమలాపూర్ పీఆర్టీయుటిఎస్ మండల బాధ్యులు ప్రకాశ్ బాబు, రామకిష్ణారాజు, ప్రకాశ్ రెడ్డి, పీఈటి రాజు, ఫాతిమా బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎల్టా పోటీలో

### మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



వెంకటాపూర్, జనవరి 31, ప్రభాతవార్త : గోవిందరావు పేట మండలం చల్వాయి పాఠశాలలో మంగళవారం జరిగిన ఎల్టా జిల్లా స్థాయి పోటీలో జవహర్ నగర్ మాడల్ సూ ్కల్ విద్యార్థులు ప్రవళిక, ఎల్. చందు స్టోరీ టెల్లింగ్ మరియు స్పెల్ విజార్డ్ కాంపిటేషన్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అంతే కాకుండా స్టేట్ లో జరిగే కార్యక్రమంలో పంచుకోవడం జరుగుతుంది. దీనికి గాను గైడ్ టీచర్ వాణిని, విద్యార్థులను ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్ అభినందించారు.

## డైరీని ఆవిష్కరించిన ఎస్పీ



ములుగు టౌన్, జనవరి 31, ప్రభాతవార్త: ప్రపంచ మానవ హక్కుల సంఘం క్యాలెండర్, డైరీని మంగళ వారం ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ప్రపంచ మానవ హక్కుల సంఘం ఉత్తర భారతదేశ కోఆర్డినేటర్ సతీష్ సామ్రాట్, జిల్లా వర్కింగ్ చైర్మన్ పొడిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి ప్రకాష్, నర్సంపేట డివిజన్ చైర్మన్ రామగిరి యాదగిరి, స్వామి, మండల చైర్మన్ రంగనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి తల్లి ఒడిలో గాన కోకిల

### -ఆదివాసీ ముద్దబిడ్డ పాటకు ప్రశంసలు

### -గాన కోకిలను సన్మానించిన బాడిశ నాగరమేష్



మంగపేట రూరల్, ప్రభాతవార్త : పచ్చని అడవి తల్లి ఒడిలో ఓ ఆదివాసీ అడవి గాన కోకిల తన పాటల సందడితో పలువురిని అలరిస్తుంది. ఎటువంటి సంగీత జ్ఞానం లేకున్నా తన అద్భుత స్వరం నుంఇ జాలువారే పాటల పూదోటలో మనస్సు హాయిగొలిపేలా మధురమైన చక్కని తన కంఠంతో ఆలపిస్తుంది. విషయం పూర్వ పరాలలోకి వస్తే మంగపేట మండలం నిమ్మగూడెం మారుమూల అటవీ ప్రాంతంలో నివాసముండే ఆ గానకోకల పేరు మద్దెల సమ్మక్క .. ఆదివాసీ ముద్దుబిడ్డలో అద్భుతమైన గానామృత పటిమతో ఉందన్న విషయం తెలిసిన వెంటనే శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ ఐర్మన్ బాడిశ నాగరమేష్, మద్దెల సమ్మక్క ఇంటికి ట్రస్ట్ సభ్యులతో కలిసి వెళ్ళారు.



ఆమె ఆలపించిన పాటలకు మంత్ర ముగ్ధులను శ్రీరామక కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్, ట్రస్ట్ సభ్యులు మద్దెల సమ్మన శాలువతో సన్మానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. మారుమూల ప్రాంతంలో ఉన్న న్ను నా కళను అభిమానించి ప్రోత్సాహం అందిస్తూ సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదివాసీ గాన కోకిలలాగా పేరు పొందిన సమ్మక్క అనతికాలంలోనే తన స్వరం నుండి ఇంకా అద్భుతమైన మరెన్నో మంచి పాటలు పాడి అందరి ఆధరాభిమానాలు పొందాలని ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాడిశ నవీన్, బాడి ఆదినారాయణ, మునిగల మహేష్, ఇందారపు రమేష్, బైభీం, రామ్మోహన్, చిట్యాల రాజశేఖర్, క్రరీ నరసింహావర్మ, మద్దెల విష్ణు, కనుకుంట్ల నాగరాజు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సారక్క అమ్మవారిని దర్శించుకున్న టీయూడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణప్రసాద్

ప్రభాతవార్త, కన్నాయిగూడెం :



కన్నాయిగూడెం మండలంలో ఐలపూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా మంగళవారం నాడు టియూడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణప్రసాద్, పూజారులు గ్రామపెద్దలతో మమేకమై సారలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. బుధవారం నుండి 4వ తేదీ వరకు జరుగనున్న సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు ఆదివాసీలు పూజారులు వారి సాంప్రదాయాలతో సర్వాయి గ్రామంలో సారలమ్మను ఐలాపురం తీసుకెళ్ళారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పొదెం శోభన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంగపేట సహకార సంఘంలో ఉప ఎన్నికలు నిర్వహించాలి

### సంవత్సరాలుగా ఖాళీ ఉన్నా పట్టించు కోవడం లేదు: సుకుమార్

మంగపేట జనవరి31, ప్రభాతవార్త: మంగపేట మండలంలోని రైతు సేవా సహకార సంఘంలో కొందరు కాళీ అయిన డైరెక్ట ర్ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించాలని ములుగు జిల్లా సహకార అధికారి డీసీఓకి మంగళవారం ఆయన కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చినట్లు ములుగు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు రాజమళ్ళ సుకుమార్ తెలిపారు. మంగపేట మండలంలోని ప్రాథమిక సహకార సంఘంలో ఎన్నుకోబడిన 8నుండి 10స్థానాల్లో డైరెక్టర్‌లకు ఉప ఎన్నిక నిర్వహించాలని సుకుమార్ కోరారు. కొందరు పీఏసిఎస్ డైరెక్టర్‌లు చెట్టుపల్లి సురేష్, కడారి రాజన్న ఇద్దరు మృతి చెంది దాదాపు 2సంవత్స రాలు అవుతున్నందున వారి స్థానాల్లో ఉప ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. కొత్తగా డైరెక్టర్‌లను ఎను ్నకుంటే మండలంలోని రైతులకు, ప్రజలకు పూర్తి స్థాయిలో సేవ చేయుటకు అవకాశం ఉంటుందని నూతన డైరెక్ట ర్‌ల ఎన్నికకు ఎన్నికలను నిర్వహించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. అధికారులు స్పందించి ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేయాలని సుకుమార్ డిమాండ్ చేశారు.

## మౌనదీక్షకు అనుమతి కోసం విఆర్ఏల వినతి

ములుగు టౌన్, జనవరి 31, ప్రభాతవార్త: ఫిబ్రవరి 1, 2 తేదీల్లో విఆర్ఏల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన మౌనదీక్షకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్‌కు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో విఆర్ఏల ములుగు జిల్లా అధ్యక్షుడు పాండవుల మహేందర్, ఉపాధ్యక్షుడు కాసర్ల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గంపల శంకర్, జాక్ జిల్లా కన్వీనర్ కుర్రం తిరుపతి, రాజు, ములుగు మండల అధ్యక్షుడు నన్నెబోయిన సురేష్, అజ్మీర దాసు, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు జబ్బ నరేష్, గోవిందరావుపేట ఉపాధ్యక్షుడు సాంబయ్య, లక్ష్మి తదితరులు ఉన్నారు.



# ఆ ఊరు ఖాళీ చేయాలంటట..!!





ఆదివాసీలకు అధికారుల ఆదేశం

అర్నెల్లుగా వెంట పడుతున్న వైనం

అన్ని శాఖల అధికారుల నుండి ఒత్తిళ్లు

గూడెం విడిచి వెళ్లేదిలేదంటున్న ఆదివాసీలు

అండగా ఉంటామంటున్న తుడుందెబ్బ

ఆదివాసీల ప్రయోజనం కొరకే అంటున్న అధికారులు



**గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త**

పేరులోనే 'దొర' దాగి ఉన్న ఆ గ్రామం పేదరికానికి కేరాఫ్‌గా ఉంది. చుట్టు గుట్టలు...దట్టమైన అటవీ ప్రాంతం మధ్య నూటాయాభైయేళ్లుగా జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీ కుటుంబాలపై అధికారుల కన్ను పడింది. సౌకర్యాలకు దూరంగా ఉన్న పల్లెను అడవి దాటించాలన్న ఆలోచనకు బీజం వేసారు. అనేక ఆంక్షల మధ్య ఆ గూడానికి కనీస సౌకర్యాలు కల్పించలేని స్థితిలో ఉన్నామన్న నిస్సహాయతను వ్యక్త చేసిన అధికారులు ఏకంగా వారిని మరోప్రాంతానికి తరలించి పునరావాసం కల్పిస్తామని ఈ మధ్య కొంత కాలంగా ఆ గ్రామ వాసులను ఒప్పించే ప్రయత్నాలకు తెరతీసారు. మండలస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు బృందాలుగా ఏర్పడి దశలవారీగా ఆ గ్రామానికి వెళుతూ ఆదివాసీ కుటుంబాలతో మంతనాలు జరుపుతున్నారు. అయితే నాలుగైదు తరాలుగా ఈ అడవితోనే ముడిపడి జీవనం కొనసాగిస్తున్న తమని అర్థాంతరంగా మరో ప్రాంతానికి తరలించాలని చేస్తున్న అధికారుల ప్రయత్నాన్ని ఆ ఆదివాసీ కుటుంబాలు వ్యతిరేకిస్తున్నాయి. తాము అక్కడి నుండి కదిలేది లేదంటూ ముక్తకంఠంతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. తమ ప్రాణాలైనా అర్పిస్తాం కానీ ఈ ప్రాంతాన్ని వదిలిపోలేమంటూ తెగించి చెపుతున్నారు. అడవి మధ్యంలో ఉన్న తమ గ్రామాన్ని తొలిగిస్తే అంతా అడవిగా మార్చ వచ్చనే అటవీశాఖ వారి ఎత్తుగడ దీని వెనక దాగిఉన్నదన్న ఆరోపణలు చేస్తున్న ఆదివాసీలు వన్య ప్రాణుల సంరక్షణ పేరుతో తమను ఇబ్బందులకు గురి చేస్తారా...అంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారుల ప్రతిపాదనలను తాము కాదంటున్నామన్న ఉక్రోషంతో తమ గ్రామానికి త్రిఫేస్ కరెంట్ సరఫరాను కూడా నిలిపివేసి కక్ష సాధింపుకు ప్రయత్నిసు_్తన్నారని ఆరోపిస్తున్నారు. తమను ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురి చేసినా తమ అభిప్రాయం మార్చుకోబోమంటున్నారు. మరోవైపు అధికారులు మాత్రం కేవలం ఆ గ్రామ ఆదివాసీల ప్రయోజనాన్ని ధృష్టిలో పెట్టుకొని మాత్రమే గూడాన్ని మరో సురక్షిత ప్రాంతానికి తరలించాలని ప్రయత్నిస్తున్నాము తప్ప దీని వెనక ఎలాంటి ఇతర ఆలోచనలు లేవని చెపుతున్నారు. అయితే అటవీశాఖ వారి అభిప్రాయం మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తున్నది. మొత్తానికి దశాబ్ద్దాల కాలంగా అడవి మధ్యలో జీవనం గుడుపుతున్న ఆదివాసీలకు, అక్కడ నుండి వెళ్లాలని కోరుతున్న అధికారులకు మధ్య గత కొంత కాలంగా కొనసాగుతున్న దౌత్య ప్రయత్నాలకు వేదికగా నిలిచింది మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం అనే ఆదివాసీ గ్రామం. ఈ వ్యవహారంపై ధృష్టి సారించిన 'ప్రభాతవార్త' అందిస్తున్న ప్రతే్యక కథనం ఇది.

### ఇదీ ఆ గ్రామ చరిత్ర...

మండలంలోని మట్టెవాడ గ్రామపంచాయతీ శివారులో మారుమూల అటవీ ప్రాంతంలో ఉండే దొరవారి తిమ్మాపురం గ్రామానికి నూటాయాభైయేళ్ల చరి త్ర ఉంది. తొలుత మూడు కుటుంబాలతో ఏర్పడిన ఈ కుగ్రామం ఇప్పుడు 22 కుటుంబాలకు నెలవుగా ఉంది. గ్రామం పేరులో 'దొర' ఉందని నట్టడవిలో ఉన్నప్పటికీ ఆ గ్రామాన్ని ఏజెన్సీ షెడ్యూలు గ్రామాల జాబితాలో చేర ్చలేదు. మండలంలో ఉన్న రెవెన్యూ గ్రామాలలో దొరవారి తిమ్మాపురం కూడా ఒకటి. ఇటు కొత్తగూడ మండలం కార్లాయి నుండి అటు మట్టెవాడ శివారు నీలవంచ గ్రామం నుండి ఈ గూడానికి వెళ్లేందుకు రెండు వైపుల నుండి మామూలు రోడ్డు సౌకర్యం ఉంది. ఎటువైపు నుండి వెళ్లిన రెండు వాగులు దాటి ఈ గ్రామంలోకి వెళ్లాలి. ఈ గ్రామంలో 90 మంది జనాభా ఉండగా 66 మంది ఓటర్లుగా ఉన్నారు. వీరు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా మొదటి నుండి జీవనం గడుపుతున్నారు. వ్యవసాయభూములకు సంబంధించి 58 ఎకరాల రెవెన్యూ పట్టా భూములు, 130 ఎకరాల మేర పోడు భూములు ఉన్నాయి. వీటికి ఆర్‌ఓఎఫ్‌ఆర్ హక్కు పత్రాలు కూడా ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు ద్వారా కూడా లబ్ధి పొందుతున్నామని చెపుతున్నారు. ఈ భూముల్లో వర్షాకాలం వరి, ఇతర కాలాల్లో ప్రత్తి, మక్కజొన్న పంటలు పండిస్తారు. గ్రామంలో ఒక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఉన్నాయి. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యంతో పాటు మధ్యలో ఉన్న వాగులపై చిన్నపాటి వంతెనలు నిర్మించి రాకపోకలకు మార్గం సుగమం చేయాలని గత అనేక సంవత్సరాలుగా దొరవారి తిమ్మాపురం గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతూనే ఉన్నారు. అయితే అటవీశాఖ వారి ఆంక్షలు ఈ అభివృద్ధి పనులకు ఆటంకంగా మారాయి. వర్షాకాలంలో మూడు మాసాల పాటు మా త్రం ఈ గ్రామానికి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. అయినా ఇన్నేళ్లుగా వీరి దైనందిన జీవితాన్ని యదావిధిగానే కొనసాగిస్తున్నారు. కాగా కొన్ని మాసాలుగా అధికారులు ఈ గూడెంపై ధృష్టి సారించి ఆదివాసీలను అక్కడి నుండి తరలించే ప్రయత్నాలకు తెరలేపారు. అటవీశాఖ ఉన్నతాధికారులు, ఇతరశాఖల ఉన్నతాధికారులు పలుమార్లు గ్రామాన్ని సందర్శించి తమ ప్రతిపాదనను ఆదివాసీల ముందు ఉంచారు. మండలంలోని జాతీయ రహదారి వెంట రెండు చోట్ల వీరికి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అదే ప్రాంతంలో సాగు భూములు కూడా అప్పగిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ ప్రతిపాదనను ఆదివాసీలు వ్యతిరేకించడంతో తొలి ప్రయత్నంగా ఆ గ్రామానికి ఉన్న త్రిఫేస్ విద్యుత్ సరఫరా సౌకర్యాన్ని ఇటీవల తొలిగించారు. విద్యుత్ సరఫరా లేక తమ పంటలు ఎండిపోతున్నాయని ఆదివాసీలు వాపోతున్నారు.

### మేము ఎక్కడికి వెళ్లం: గూడెం పెద్ద లక్ష్మయ్య



ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా తాము దొరవారితిమ్మాపురం గ్రామాన్ని విడిచి ఎక్కడికి వెళ్లేది లేదని ఆ గ్రామ పెద్ద మనిషి పిడబోయిన లక్ష్మయ్య తేల్చి చెప్పారు. అన్ని రకాలుగా ఇక్కడే స్థిరపడి ఉన్న తాము ఉన్నఫళంగా వేరే ప్రాంతానికి వెళ్లి బ్రతకలేమన్నారు. వందల సంవత్సరాలుగా లేని అభ్యంతరం తమ గ్రామంపై అధికారులకు ఇప్పుడు ఎందుకు వస్తున్నదని ప్రశ్నించారు. ఈ ప్రయత్నం మానుకోవాలన్నారు.

### అడవి జంతువుల కంటే అధ్వాన్నమా: వార్డు సభ్యుడు మహేందర్

వన య్రప్రాణుల పరిరక్షణ పేరుతో తమ గ్రామాన్ని ఖాళీ చేయించాలని అధికారులు చూస్తున్నారని, తామ ఎట్టి పరిస్థితిలో వారి ప్రతిపాదనను అంగీకరించబోమని ఆ గ్రామ వార్డు సభ్యుడు పెనక మహేందర్ స్పష్టం చేసారు. తాము అధికారులు ప్రతి పాదనల వైపు మొగ్గ



చూపుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఇంకా ఎన్నిసార్లు తమ గ్రామానికి వచ్చి తమను మభ్యపెట్టే ప్రయత్నం చేసినా వినేది లేదన్నారు.

### ఆదివాసీల పక్షాన ఉద్యమిస్తాం: తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్

అనేక సంవత్సరాల చరి త్ర ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించి ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేసే చర్యలకు పాల్పడితే తుడుందెబ్బ ఆ కుటుంబాలకు అండగా నిలిచి ఉద్యమిస్తుందని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావులు అన్నారు.



వారు కూడా తమ ప్రతినిధులతో కలిసి మంగళవారం దొరవారితిమ్మాపురం గ్రామాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర ్యం రాకముందు నుండి ఉన్న ఈ గ్రామానికి అధికారులు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో ఉన్న ఐరన్‌వోర్‌ను ధృష్టిలో ఉంచుకొనే రెవెన్యూ, అటవీ అధికారులు గ్రామాన్ని ఖాళీ చేయించాలని చూస్తున్నారని ఆరోపించారు. గ్రామాన్ని తరలించాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకొని రోడ్లు, వంతెనలు నిర్మించాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధృష్టి సారించాలని వారు కోరారు.

### గ్రామస్తుల ప్రయోజనం కోసమే: తహసిల్దార్

పూర్తి అటవీ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఉన్న దొరవారితిమ్మాపురం వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించాలని అధికారులు చేస్తున్న ప్రయత ్నం ఆ గ్రామస్తుల ప్రయోజనం కొరకు మాత్రమే అని తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ విశయంలో ఎవరు ఎలాంటి అపోహలకు పోవాల్సిన పని లేదన్నారు. వారు కోరుకున్న ప్రాంతంలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వ పరంగా సమకూర్చిన తర్వాత మాత్రమే వారిని అక ్కడి నుండి తరలిస్తామన్నారు. గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకు చర్యలు ఉంటాయని, బలవంతం ఏమీ ఉండబోదని స్పష్టం చేసారు.

## విద్యా జీవితానికి వెలుగునిస్తుంది

### ప్రజాసేవకులు భూక్య దేవ్‌సింగ్ మున్సిపల్ కమిషనర్



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

ములుగు నియోజకవర్గంలో రెండో విడత స్టడీ మోటీరియల్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో జడ్పీహెచ్‌ఎస్, జీహెచ్‌ఎస్, కేజీబీవీ, మోడల్‌లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలు మంగపేట, మల్లూరు, రాజుపేట, తిమ్మంపేట, నర్సింహసాగర్ జరిగిన సమావేశంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన భూక్య దేవ్‌సింగ్ మున్సిపాల్ కమిషనర్. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మంగపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. గత సంవత్సరం కూడా మా పాఠశాలలో ఆల్ ఇన్ శణన ఇవ్వడం వలన 100 శాతం రిజల్డ్ రావడంలో ఈ స్టడీ మెటీరియల్ బాగా ఉపయోగపడ్డాయని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు కూడా బాగా ఉపయోగపడుతూ 10/10 జీపీఏ వచ్చే విధంగా మా ఉపాధ్యాయ బృందం కృషి చేసి సన్మానం తీసుకుంటామని తెలుపుతూ విద్య దానం అనేది మహాదానం, అన్ని దానాల కన్నా విద్య దానం చరిత్రలో ప్రముఖ పాత్ర వహిస్తుందని అలాంటి దానాన్ని ఎంచుకున్న దేవ్‌సింగ్ కి మా పిల్లలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవ్‌సింగ్ మాట్లాడుతూ.. నేను పుట్టిన ప్రాంతం ములుగు నియోజకవర్గం, ఈ నియోజకవర్గంలో చదువుతున్న ప్రతి విద్యార్థులకు సేవ చేయాలనే దృక్పదంతో అన్ని దానాలు కన్నా విద్యాదానం గొప్పదని ఆ ఆలోచనతో నేను సహాయం చేస్తున్నానని భవిష్యత్తులో కూడా ఏ విద్యార్థులకు చదువు పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా పుస్తకాలు కొనలేని విద్యార్థులకు ఖచ్చితంగా నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే దృక్పథంతో విద్యార్థులు కష్టపడి చదవితే భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానంలో ఉంటారని తెలుపుతూ.. ఎవరైతే విద్యార్థులు 25 సంవత్సరాలు కష్టపడితే భవిష్యత్తులో 75 సంవత్సరాలు కష్టం లేకుండా బ్రతకవచ్చని తెలియజేస్తూ చదువుకోవడం వలన ప్రతి వ్యక్తికి జ్ఞానం, ఉద్యోగం, సంపద, గౌరవం కచ్చితంగా ఇస్తారని ఏ వ్యక్తికి అయితె ఈ మూడు అంశాలు ఉంటాయో అతను ఇతరులకు మార్గదర్శకంగా వ్యవహరించే స్థానంలో ఉంటాడని ఆ దిశగా మన యొక్క కార్యాచరణ ప్రణాళిక ఉండాలని విద్యార్థులకు చదువుపై మక్కువ రావడానికి కొన్ని మెలకువలు తెలుపుతూ.. ఈ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటుగా 2023 నూతన సంవత్సర నూతన క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భద్రయ్య, శ్రీనివాస్, ఉపాధ్యాయులు నారాయణ, వెంకట్, సామాజిక వేత్త దొంతి విజేందర్‌రెడ్డి, పోరిక రాహుల్‌నాయక్, మాధవి, పేరెంట్స్ కమిటీ సభ్యులు దాస రవి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భాధ్యత ప్రతి ఒక్కరూ పాటించాలి

### బిఎన్‌ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు చిలవేరు రవిందర్

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 31:**

ప్రతి ఒక్కరూ మానవతా దృుక్పదంతో సామాజిక భాధ్యతతో వ్యవహరిస్తే సామాజిక బంధాలు ధృుడ పడుతాయని వరంగల్ జిల్లా బిఎన్‌ఆర్‌కెఎస్ అధ్యక్షుడు చిలవేరు రవిందర్ అన్నారు. మంగళవారం నగరంలోని కాశిబుగ్గ సొసైటీ కాలనీలో ఉన్న మధర్ తెరెసా అనాద ఆశ్రమంలోని వయోవద్దులకు సతీ సమేతంగా కుటుంబంతో కలిసి మూడు రోజులు పాటు వ్వాకి పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వృత్తి రీత్య సమాజంలో ఇంచుమించు అందరం ఏదో ఒక పనిలో బిజీబిజీగా జీవితాన్ని గడుపుతామని అన్నారు. అనాదలకు వృధ్ధులకు ఆలనా పాలనా చూసే వారు ఉండరని అలాంటి వారికోసం ప్రతి ఒక్కరూ పెద్ద మనుసు చేసుకుని ఏదో ఒక జన్మదినం లేదా వివాహ వేడుకలు సిల్వర్ జూబ్లీలాంటి వేడుకలను దృుష్టిలో పెట్టుకుని ఇలాంటి వారి మధ్య నిర్వహించుకుని వారికి తోచిన మేరకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తే భాధితులకు భాధ్యులకు చేయూతగా ఉంటుందని అన్నారు. ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు తోచిన మేరకు సహాయం చేస్తే నలుగురికి కడుపు నింపిన వారం అవుతామని మనకు ఆత్మ సంత్రుప్తి కలుగుతుందని అన్నారు. తనూ ఎప్పుడూ తనకు కలిగిన దానిలో నలుగురికి చేయూతను ఇవ్వాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమం చేస్తానని అదే పద్దతి తన కుటుంబ సభ్యులకు అలవాటు చేశానని ఈ సంధర్బంగా తెలిపారు.



# నిరూపయోగంగా పల్లె ప్రకృతి వనాలు

## నిర్వహణ మరిచిన గ్రామాధికారులు,పట్టించుకోని పాలకులు

**నడికూడ,ప్రభాతవార్త:**

గ్రామాల్లో నిర్మించిన తెలంగాణ పల్లె ప్రకృతి వనాల నిర్వహణ లేక నిరూపయోగంగా మారాయి. పల్లెల్లో ఆహ్లాదాన్ని ని ంపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యక్రమం చేపట్టి ప్రతీ గ్రామంలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఏర్పాటు చేశాక పాలకుల అధికారుల నిర్లక్ష్యంతో పచ్చగా ఉండాల్సి న ప్రకృతి వనాలు వెలవెలబోతున్నాయి.చెట్లకు నీరుపట్టక ఎండిపోతున్నాయి.వనంలో పెరిగిన గడ్డి తుప్పలు కనపడుతున్నాయి.పట్టించుకునే వారు లేకపోవడంతో ప్రజలకు ఆహ్లాదం నింపాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.ప్రజాధనంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడేలా చేయడంలో అధికారులు విఫలం చెందారనే విమర్శలు ప్రజల్లో నుండి వినబడుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశాక పాలకులుగాని గ్రామధికారులు గాని పట్టించుకోకపోవడంతో నిరూపయోగంగా మారాయి.ఫలితంగా ఆహ్లాదం కోసం ఉపయోగపడాల్సి వి అసాంఘీక కార్యక్రమాలకు ఉపయోగపడుతున్నాయని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

నడికూడ మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గ్రామాల్లో ప్రకృతి వనాలు నిరూపయోగంగానే కనపడుతున్నాయి.ప్రకృతి వనాల్లో గడ్డి మొలచి కంచె లాగ మారాయి.కొన్ని గ్రామాల్లో అయితే ఉరికి దూరంగా చెరువు శిఖంలో నిర్మాణాలు చేపట్టగా గ్రామస్తులకు ఉపయోగపడని విదంగా నిర్మాణం చేపట్టారనే గ్రామస్తులు అంటున్నారు.కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా కొన్ని మొక్కలు పెంచి మమ అనిపించి వదిలేశారు తర్వాత పిచి ్చ మొక్కలు గడ్డి మొలచి అద్వానంగా తయారయ్యాయి.మరి కొన్ని గ్రామాల్లో అన్ని రకాల చెట్టు పెంచినా ఆ తర్వాత నిర్వహణ లేక నిరూపయోగంగానే కనపడుతున్న. ఇలా గ్రామాల్లో చేసిన పనులు నిర్లక్ష్యంగానే కనపడుతున్నాయి.ఉన్నతాధికారులు కూడా చూసీ చూడనట్లుగా ఉండడంతో పాలకులు అధికారులు పట్టింపు చేయడం లేదు.ఇప్పటికై పాలకులు అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలు ఉపయోగంలోకి తీసుకురావాలని, ఉన్నతాధికారులు కూడా గ్రామాల్లో ప్రభుత్వాలు చేపడుతున్న పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.






# ఉద్యోగికి పదవీ విరమణ సహజం

## నగర మేయర్ గుండు సుధారాణి - పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన మేయర్, కమీషనర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి మేయర్, కమీషనర్ పీ.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్పోరేషన్‌లో సుదీర్ఘంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులైన ఇంజనీరింగ్ విభాగానికి చెందిన హెల్పర్ టి. సంపత్ కుమార్, పారిశుధ్య సిబ్బందిగా సేవలందించి పదవీ విరమణ పొందిన టి. సాంబయ్యలను మేయర్ కమీషనర్‌లు పూలమాలలు వేసి శాలువాలతో పాటు జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో విధులు నిర్వహించడం గొప్ప గౌరవంగా భావించాలని, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ప్రశాంతమైన జీవనం గడిపేలా చూడాలని సూచించారు. కమీషనర్ మాట్లాడుతూ కార్పోరేషన్‌లో సేవలందించడం హర్షణీయమని ఉద్యోగిగా ప్రస్థానం మొదలవగానే విరమణ తేదీ కూడా నిర్ణయించడం జరుగుతుందని శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, సూపరింటెండెంట్ ఆనంద్, జేఏసీ కార్యవర్గ సభ్యులు గోల్కొండ శ్రీను, బొట్ల రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.





# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పోరేటర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ నగరం 22వ డివిజన్‌లోని 1వ బ్యాంక్ కాలనీ హనుమాన్ ఆలయం ప్రాంత పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సరిగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని స్పందించిన కార్పోరేటర్ బల్దియా నుంచి మంజూరైన నిధులతో మంగళవారం 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి ప్రత్యేకంగా గోమాతకు పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బల్దియా ఏఈలు డీఈలు, స్థానిక ప్రజలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ప్రతినిధులు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్‌కు చెందిన తూర్పు నియోజకవర్గం 26వ డివిజన్‌లోని గిర్మాజిపేటకు చెందిన ఈగ శ్రీనివాస్ ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందగా మంగళవారం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పోరేటర్ బాలిన సురేష్‌తో కలిసి వారి నివాసానికి వెళ్లి చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎలకంటి సతీష్ కుమార్, ఈగ రాజు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మనఊరు మనబడి పనులు పరిశీలించిన స్పెషల్ అధికారి



**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో మనఊరు మనబడి కార ్యక్రమంలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.సర్పంచ్ ఊర రవిందర్‌రావు ఆద్వర్యంలో ఈ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఈ మేరకు మంగళవారం స్పెషల్ ఆఫీసర్ వెంకటనాయణ పనులు పరిశీలించారు.పాఠశాలలో నిర్మితమౌతున్న డైనింగ్ హాల్ ,క్రీడా ప్రాంగణం చుట్టు ప్రహారీ గోడ నిర్మాణం,టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు పట్టాభి,పంచాయతీ కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం




**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వైద్యరంగంలో నూతన ఒరవడులకు శ్రీకారం చుడుతూ ఆధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తూనే, ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పటల్స్ బేగంపేట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రేటర్ వరంగల్ మహానగరం పాత సెంట్రల్ జైల్‌లో 1100 కోట్లతో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణంలో పనిచేస్తున్నటువంటి ఎల్ అండ్ టీ కంపెనీ ఉద్యోగులు, కార్మికులకు సుమారు 180 మందికి వైద్య నిపుణులచే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా నిపుణులస్థితిగతులను బట్టి సంబంధిత టెస్టులు చేయించి ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ ఫిజీషియన్, డాక్టర్ మహ్మద్ ఇర్ఫాన్ ఈఎన్‌టీ స్పెషలిస్ట్ ఇతర సంబంధిత డాక్టర్లు, క్యాంపు కోఆర్డినేటర్స్ సాయినాథ్, సునీల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణ సదస్సు

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 31:**

గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ తిమ్మాపూర్ గ్రామంలో సేవా భారత్ స్వచ్ఛంద సంస్థ హెల్త్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీస్ వారు మంగళవారం ఆరోగ్య పరిరక్షణ సదస్సు నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిదిగా స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ సదస్సును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ పరశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కారక్రమంలో నిర్వాహకులు కూర్లపాటి విక్టర్, డా.షకీల్, సేవాభారత్ కోఆర్డినేటర్ రాజు, ప్రభావతి డివిజన్ కార్యదర్శి హనుమాన్ రెడ్డి, కార్యదర్శి మేకల సూరయ్య, చింత ప్రకాశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# సర్దార్ సర్వాయిపాపన్న కోటను పునరుద్దరించాలి

- మాజీ ఎంపీ

బూరనర్సయ్యగౌడ్



*రఘునాథపల్లి, జనవరి31 (ప్రభాతవార్త) :* బహుజన పోరాటాల వీరుడు మొగలాయి సామ్రాజ్యాన్ని ఎదురించిన ధీరుడు సర్దార్ సర్వాయిపాపన్న అని భువనగిరి మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన కోటను బీజేపీ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్‌గౌడ్‌తో కలిసి కోటను కలియతిరిగారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైతాళికులను, వీరులను కన్నగడ్డ తెలంగాణ అని పాపన్న కోటను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని కానీ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికి అడ్డుపడుతుందని విమర్శించారు. పాపన్నను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ ఒక్కరు బహుజన రాజ్యాధికారం కోసం ముందుకు వెళ్లాలని అన్నారు. పాపన్న పేరు చిరస్థాయిగా ఉండేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. అంతకుముందు బస్టాండ్‌లో సర్దార్‌సర్వాయి పాపన్న విగ్రహంతోపాటు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వంగ రాములుగౌడ్, దూడల యాదగిరిగౌడ్, మీసాల రాజాగౌడ్, బండమీద వెంకన్నగౌడ్, గద్దం అంజయ్యగౌడ్, గౌడకులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశసేవలో ముందుండాలి

*జనగామ, జనవరి31 (ప్రభాతవార్త) :*




విద్యార్థులు చదువులో రాణించి దేశసేవలో ముందుండాలని జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్.డి.ఇస్మాయిల్ అన్నారు. జిల్లాకేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు చెందిన కె.రాకేష్ ఇండియన్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా నిర్వహించిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ పోతు అనిల్‌బాబు అధ్యక్షత వహించగా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి సేవచేసే మహత్తర భాగ్యం అవకాశం అందరికి రావని, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలోనే పోటీపరీక్షల్లో రాణించి ఇండియన్ ఆర్మీలో ఉద్యోగానికి ఎంపిక కావడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. దేశానికి సేవచేస్తూ కన్నతల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని సమాజంలో ఆదర్శంగా ఉంటూ తోటివారి అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమావేశంలో కళ్యాశాల కోఆర్డినేటర్ కె.రేణుక, అధ్యాపకులు పీడీ.రాజు, వార్డెన్ సల్మాన్, విద్యార్థులు అభినందించారు.

## ప్రజలవద్దకు ఆర్‌టీసీ సౌకర్యం

*చిల్పూర్, జనవరి31 (ప్రభాతవార్త) :*



ప్రజల వద్దకు ఆర్‌టీసీ అనే కార్యక్రమాన్ని టీఎస్‌ఆర్‌టీసీ వరంగల్ 1 డిపో మేనేజర్ శ్రీనివాసరావు మంగళవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ఏదునూరి రవీందర్ అధ్యక్షత వహించగా డీఎం హాజరై మాట్లాడుతూ ఆర్‌టీసీ బస్సులలో ప్రయాణించి ఆర్‌టీసీని రక్షించాలని, భద్రతతోకూడిన ప్రయాణాన్ని ఆర్‌టీసీ అందిస్తుందని తెలియచేశారు. బస్‌పాస్ రాయితీ, స్కూల్ పిల్లలకు ఉచిత బస్సుసౌకర్యం వికలాంగులకు 50శాతం టికెట్లలో రాయితీ అందిస్తుందని తెలియచేశారు. భవిష్యత్‌లో ఆర్‌టీసీని కాపాడుకుంటే మీ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని, ప్రైవేటు వాహనాలలో ప్రయాణించి ప్రమాదాల బారిన పడవద్దని తెలియచేశారు. కార్యక్రమంలో ప్రజలు, ఆర్‌టీసీ ఎస్‌బిఐ సీఆర్‌సీ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్‌ల పంపిణీ

*కొడకండ్ల, జనవరి31 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, వాటర్‌మెన్‌లకు, సిబ్బందికి యూనిఫామ్‌లను సర్పంచ్ పసునూరి మధుసూదన్ పంపిణీ చేశారు. ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మీ అమరేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండి.నసీర్, ఉపసర్పంచ్ రమేష్, వార్డుసభ్యులు షెన్నా, కె.హరీష్, పి.వీరస్వామి, కె.రాములు, భారతమ్మ, కార్యదర్శి ఘంటా శ్రీను, కారోబార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు వరంలాంటిది సీఎం సహాయనిధి

*పాలకుర్తి, జనవరి31 (ప్రభాతవార్త) :*



నిరుపేదలకు వరం లాంటిది సీఎం సహాయనిధి అని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ నిధులు రూ.6.79లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్దిపొందేలా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాస్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్‌ఖాన్, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎంపీటీసీ పురుషోత్తం, నాయకులు కరుణాకర్‌రెడ్డి, అంజీరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందచేత

*జఫర్‌గఢ్, జనవరి31 (ప్రభాతవార్త) :* మండలంలోని కూనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పదిమంది బాలబాలికలకు మా ఇల్లు ఆశ్రమం జఫర్‌గఢ్ వారు వీజీఎస్ పబ్లికేషన్స్ వారి స్టడీ మెటీరియల్‌ను అందచేశారని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు. మా ఇల్లు ఆశ్రమం జఫర్‌గఢ్ వ్యవస్థాపకులు ఇన్నారెడ్డి ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూపరాణి, అనిల్, వేణు, విజయశ్రీ, సిరాజ్, కరుణశ్రీ, శంకర్, ఉమా, సంఘసేవకులు పల్లె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నియోజకవర్గ ఎన్నికల కార్యదర్శిగా జువారి రమేష్

*జఫర్‌గఢ్, జనవరి31 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలో జరిగిన సీపీఐ నియోజకవర్గ ఎన్నికల కమిటీ కార్యదర్శిగా జువారి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి, హన్మకొండ జిల్లా కార్యదర్శి భిక్షపతి తెలిపారు. జువారి రమేష్‌తోపాటు 11మందిని ఎన్నుకున్నట్లు జనగామ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నుకున్న ఏడు మండలాల కార్యదర్శులకు, నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీలో సహాయ కార్యదర్శిగా భిక్షపతి, కావటి యాదగిరి, పైసా రాములు, కూరపాటి విజయ్‌కుమార్, తోట రమేష్, సదానందం ఇతరులతో నూతన కమిటీ వేసుకోవడం జరిగిందన్నారు.

## బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త మృతిపట్ల పరామర్శ

*జనగామ రూరల్, జనవరి31 (ప్రభాతవార్త) :*



మండలంలోని చీటకోడూరు గ్రామ బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త గంధమల్లరవి సోమవారం రాత్రి అకాల మరణంపట్ల ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సంతాపం వ్యక్తంచేసి రూ.5వేలు ఆర్థికసాయాన్ని ఎంపీపీ మేకల కళింగరాజుచే అందచేశారు. ఈసందర్భంగా ఎంపీపీ కళింగరాజు రవి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు బొట్ల అమృతం, యశ్వంతాపూర్‌సర్పంచ్ గండిప్రవీణ్, మాజీ ఎంపీటీసీ సింగరి ప్రశాంత్, మాజీ సర్పంచ్ సరేంద్ర కొమురయ్య, పార్టీ నాయకులు బొల్లంసంపత్, యూత్‌జిల్లా నాయకులు కొమ్మురాజు, మండల యూత్ అధ్యక్షులు దేవునూరి సతీష్, ఎస్సీసెల్ గద్దం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాండంతొలుచు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

*పాలకుర్తి, జనవరి31 (ప్రభాతవార్త) :*



యాసంగి వరం పొలాల్లో కాండం తొలుచు పురుగులు ఉధృతి ఉందని దాని నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని ఏడీఏ పరశురాం అన్నారు. మంగళవారం మండలంలోని విస్నూరు గ్రామంలో వరిపంట పొలాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాండం తొలుచు పురుగుల వలన వరిపంట ఎదుగుదల తగ్గి పిలకల శాతం కూడా తగ్గుతుందని అన్నారు. నివారణకు రైతులు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి ఐదుకిలోలు లేదా కోరంట నిప్రోల్ నాలుగు కిలోల ఇసుకలో కలిపి వరిపొలంలో చల్లుకోవాలని సూచించారు. వరి పొలాల్లో జింకు ధార లోపం ఉందని, దీని నివారణకై రెండుగ్రాముల జింక్ సల్ఫేట్‌ని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. ఏవో వరలక్ష్మీ, ఏఈవో వెంకటేష్, శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## మల్లన్నపట్నాల ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పీచైర్మన్

*చిల్పూర్, జనవరి31 (ప్రభాతవార్త) :* చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో యాదవసంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్నగుడి పట్నాల ఉత్సవాలలో జనగామ జడ్పీచైర్మన్, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారపెల్లి తిరుమల కృష్ణమోహన్‌రెడ్డి, యాదవసంఘం అధ్యక్షులు కొమురయ్య, ఎంపీటీసీ మారపెల్లి లలితాదేవి, శ్యాంకుమార్‌రెడినడ, వీరస్వామి, బత్తుల సూర్యనారాయణ, కార్యకర్తలు, సంఘం నాయకులు, గ్రామప్రజలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.




# సమాచారం ఇవ్వని కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**-డేంజర్ జోన్ ఇండ్లు ఆన్‌లైన్ చేస్తానని అక్రమ వసూళ్లు..?**

**-డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఇందారపు శివ కుమార్**

*మల్హర్‌రావు, జనవరి 31, ప్రభాతవార్త*

సహ చట్టం 2005ప్రకారం తాడిచర్ల పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇండ్లు, ఇంటి పన్నుల రశీదులు వార్డుల వారీగా మాన్యువల్, ఆన్‌లైన్ రశీదులను కోరుతూ ఆర్టీఐకి దరఖాస్తు చేసుకొని నాలుగు నెలలు గడుస్తున్నా కానీ కోరిన సమాచారం ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి శంకర్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఇందారపు శివ కుమార్ ఆరోపించారు. మంగళవారం తాడిచర్లలో వారు



మాట్లాడుతూ..సహ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పంచాతీ కార్యదర్శిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తాడిచర్లలో నూతనంగా కట్టిన ఇండ్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని కార్యదర్శి శంకర్ వేలాది రూపాయలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వం నూతన ఇండ్లను ఆన్‌లైన్ నమోదు చేసి టిసిరిస్ పేరిట నంబర్లు కేటాయించి డిమాండ్ రిజిష్టర్‌లో సైతం నమోదు చేసిన తాడిచర్ల ఒసిపి డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లకు ఇంటి పన్ను రూ.280తో రశీదు చింపి డిమాండ్ రిజిష్టర్‌లో నమోదు చేస్తామని అమాయకుల వద్ద ఒక్కో ఇంటికి రూ.20వేల నుండి 30వేలు వసూలు చేసినట్లు ఆరోపించారు. ఈఅక్రమ వసూళ్లలో జిల్లా పంచాయతీ అధికారుల హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. తమ బండారం బయట పడుతుందనే సాకుతో కోరిన సమాచారం ఇవ్వకుండా అధికారులు సహ చట్టం దరఖాస్తు నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తాము కోరిన సమాచారాన్ని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీఐ యాక్ట్ ప్రకారం సమాచారం ఇవ్వని పక్షంలో రాష్ట్ర సమాచార కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేయనున్నట్లుగా తెలిపారు. వారి వెంట డివైఎఫ్ఐ నాయకులు సరిన్, మహేష్ ఉన్నారు.

## గోధుమ కుంటను పరిరక్షించాలి

**-ఆనవాళ్లు లేకుండా కబ్జారాయుళ్ల మాయ**

**-కుంట చుట్టూరా హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి**

**-బిఎస్‌పి ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజ్‌కుమార్ డిమాండ్**

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో గత పోతుల్వాయి శివారు కింద వచ్చే గోధుమ కుంట భూముఉల కబ్జా కోరల్లో విలవిలాడుతుందని బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్ మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాటారం మండలంపై భూబకాసురులు కన్నేసి ఎవరిని వదిలేయకుండా చివరికి ప్రభుత్వ భూములను కూడా తమ సొంత భూములుగా భావిస్తూ ఇష్టారాజ్యంగా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అడిగే వారు లేక, అడిగిన మమ్ముల్ని ఏం చేయారనే ధైర్యంతో కబ్జారాయుళ్లు కుంట భూములను కూడా మింగేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకునే హక్కు ప్రతి పౌరునికి ఉందని, ఎవరో కొందిద మంది చేతుల్లోకి వెళ్లడానికి అవి ప్రభుత్వ ఆస్తులు కావని అన్నారు. గోధుమ కుంటనే కాకుండా కాటారం మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడుకునేంత రవకు బిఎస్‌పి పోరాటం ఆగదని రాజ్ కుమార్ తెలిపారు. తాము ఎల్లప్పుడూ బహుజనుల పక్షాన అండగా ఉంటామని, కొంతమంది కుట్రలు పన్ని తమను ఆపాలని చూస్తున్నారని ఆరోపించారు. గోధుమ కుంటలో ఉన్న కబ్జాదారులను నిలిపివేసి, ఇకపై ఎలాంటి కబ్జాలకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. లేనిపక్షంలో వీటిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి, అవసరమైతే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు.

## ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలి



**చైర్మన్, ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని అభివృద్ధి కమిటీ చైర్మన్, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. మంగళవారం ఆసపత్రిలో హెచ్‌డిఎస్ సమావేశాన్ని సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించి మాట్లాడారు. ఈసమావేశంలో ఆసుపత్రి డెవలప్‌మెంట్, ఆసుపత్రిలోని మందులు, పరికరాలు, సిబ్బంది తదితర విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ కొమురయ్య, తహశీల్దార్ ఒక్కాకుల జివాకర్ రెడ్డి, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పాదయాత్ర కార్యచరణపై సమీక్షా

*పలిమెల, జనవరి 31, ప్రభాతవార్త*



పలిమెల మండలకేంద్రంలో బిజేపి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించినట్లు బిజేపి మండల అధ్యక్షులు కోయాల్కర్ నిరంజన్ తెలిపారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. త్వరలో ప్రారంభించనున్న పాదయాత్రకి సంబంధించిన రివ్యూ మీటింగ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు కోయాల్కర్ నిరంజన్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, పలిమెల మండల ప్రధాన కార్యదర్శి పానెం బాలు, కుమ్మరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోమాస రవీందర్, బిజెవైఎం మండల అధ్యక్షులు లంగరి ఉపేందర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు ఏరక్కరి జాయకర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు పీర్ల శివకుమార్, నాయకులు ప్రభాకర్, రాజు, మాంతయ్య, సంజీవ్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్‌కు పరామర్శ

*ముగుళ్లపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్ రావును సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చదువు అన్నారెడ్డి మంగళవారం ఆయన స్వగృ హంలో పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆయన స్వగృహం ఐనవోలులో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోడారి రమేష్, ఎర్రబెల్లి పున్నం చందర్ రావులు పరామర్శించారు.

## కేవిపిఎస్ గ్రామ ఎన్నిక

**-గ్రామ అధ్యక్షునిగా మెరిజాల శంకర్**

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*



కాటారం మండల ంలోని నస్తూర్‌పల్లి గ్రామంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకు న్నట్లు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా మెరిజాల శంకర్, కార్యదర్శిగా పుల్యాల మల్లయ్య, ఉపాధ్యక్షునిగా మెరిజాల రాజబాబు, సహాయ కార్యదర్శిగా మెరిజాల సత్యనారాయణలను, సభ్యులుగా మధునయ్య, అంకయ్య, సమ్మయ్య, రామయ్య, బాలయ్య, పోచయ్య, వెంకయ్య, వెంకటయ్య, సదానందంలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ..నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మహేందర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విశ్వబ్రాహ్మణ సంఘానికి 2వేల కోట్లు కేటాయించాలి

**-జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాస్ చారి**

*కాటారం, జనవరి 31, ప్రభాతవార్త*

రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో విశ్వబ్రాహ్మణ సంఘానికి రూ.2వేల కోట్లు కేటాయిస్తూ బిల్ ప్రవేశ పెట్టాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాస్ చారి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తమతో పాటుగా విశ్వబ్రాహ్మణ కులం ముఖ్య పాత్ర పోషించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో నిరుపేద కుటుంబం అంటేనే విశ్వబ్రాహ్మణ కులాని చెందిన వారే ఉంటారని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు విశ్వబ్రాహ్మణులయని అన్నారు. అంతేగాకుండా కుల వృత్తుల సామాగ్రి ప్రభుత్వం నుండి అందించాలని, ప్రతీ నిరుపేద కుటుంబంకి డబుల్ బెడ్‌రూం, 50ఏండ్లు నిండిన వారికి రూ.5వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.

## వరిలో మొగి పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు

**-వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి**

*టేకుమట్ల, జనవరి 31, ప్రభాతవార్త*

ప్రస్తుత రబీ సీజన్‌లో వరికి సోకే మొగిపురుగు నివారణకు రైతులందరూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని టేకుమట్ల మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి గ్రామాలలో వరి పొలాన్ని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ



ప్రస్తుతం వరి పంటలో కాండంతో వచ్చే పురుగు ఆశించడం జరుగుతుందని, దాని నివారణ గాను పురుగు ఉధృతిని గమనించడం కోసం దీపవు ఎరను, సోలార్ దీపవు ఏరను లింగాకర్ష బుట్టలు అమర్చుకొని రెక్కల పురుగుల పై ఎన్నిగా పెట్టాలి. పిలక దశలో ఎకరాకు మూడు లింగాకర్ష బుట్టలను పెట్టి అందులో వారానికి 25 నుంచి 30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, ఒక వేళ నారుమడిలో ట్రీజీ గుళికలు వేయకపోతే 15 రోజుల వయసున్న పిలక దశలో ఉన్న వరి పంటలో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ ట్రీజీ గుళికలు లేదా కోర్టన్ నిల్రిపోల్ 0.4 నాలుగు కిలోలు వేయాలని వ్యవసాయ అధికారి, సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలి

*భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*

కోలిండియా ఉద్యోగుల మాదిరిగా సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులకు కూడా ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేంద్రంలోని మంజూర్‌నగర్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను తగ్గించాలని కోరుతూ కలెక్టరేటన ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ




సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ మార్చిలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఆదాయం పన్ను విషయం కేంద్రంలో చర్చించి ఇన్‌కంటాక్స్ తగ్గించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు ఇన్‌కంటాక్స్ తగ్గించి స్లాబ్ రేట్లు పెంచాలని కోరారు. కోలిండియా మాదిరిగా సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను తగ్గించాలని, అలాగే అలవెన్స్‌లపై సింగరేణి అధికారులకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ నాయకులు మాతంగి రాంచందర్, జి శ్రీనివాస్, ఎం విజేందర్, ఫిట్ సెక్రటరీలు పి శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, ఎల్ శంకర్, ఎం శ్రీనివాస్, ఎన్ రమేష్, పి నారాయణ, కుడుదుల వెంకటేష్ పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

*భూపాలపల్లిరూరల్, జనవరి 31, ప్రభాతవార్త*



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి తహసీల్దార్ ఎండి ఇక్బాల్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలండర్‌ను తహసీల్ధార్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్ధార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థులు శ్రద్దతో చదివితే విజయాలు సాధిస్తారని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో నిరుద్యోగులు అన్ని రంగాల్లో ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, నాయకులు క్యాతరాజు సతీష్, నేరేళ్ల జోసప్, వేముల శ్రీకాంత్, జడల రాజేశ్వరి, పంగ మహేందర్, బొల్లం రాజేశ్వరి, తేజస్విని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల నిరంతర శ్రమలే విజయానికి సోపానాలు

**మంగపేట జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు**

*మంగపేట జనవరి31, ప్రభాతవార్త*

ఏరంగంలోనైనా విజయం సాదించాలంటే పట్టుదలతోపాటు నిరంతరం శ్రమించడం అలవాటుగా మార్చుకోవాలని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్ధినీ విధ్యార్థులు, ద్వితీయ సంవత్సరం విధ్యార్థినీ విధ్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలుగా నిలిచిన విధ్యార్ధినీ విధ్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపక బృధం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ ముందున్న కాలమంతా పరీక్షా కాలమని కావున పరీక్షల్లో విజయం సాదించుటకు విధ్యార్ధినీ విధ్యార్థులంతా క్రమశిక్షణా సమయ పాలనతో చక్కగా చదువుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృధం వై రేనుకాదేవి, ఎం సంతోష్ కుమార్, జె జ్యోతిర్మయి, ఎం లక్ష్మణ్, సీహెచ్ శైలేందర్, జీ సతీష్ కుమార్, ఎస్ అశోక్, పీ అనీల్ కుమార్, ఎం చిరంజీవి, కురుమెళ్ళ శ్యామ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## గొర్రెల మందను ఢీ కొట్టిన టిప్పర్

**-పది గొర్రెలు మృతి**

**-రూ.10లక్షల నష్టం వాటిల్లిందని కన్నీటి పర్యంతం అవుతున్న గొర్రెల కాపరి**

*ఏటూరునాగారంరూరల్, ప్రభాతవార్త :*



రోడ్డు దాటుతున్న మూగజీవాలను టిప్పర్ లారీ ఢీ కొట్టిన సంఘటన ఏటూరునాగారం, కమలాపురం గ్రామాల మధ్య ఉన్న జీడివాగు దగ్గర సంబవించింది. సంఘటన పూర్వపరాలలోకి వెళితే పప్కాపురం (రాంనగర్ గ్రామపంచాయతీ) గ్రామానికి చెందిన మనుబోతుల సత్యం రోజువారి తన దినచర్యలో భాగంగా తన గొర్రెల మందను జీడివాగు సమీప ప్రాంతానికి మేత కోసం తీసుకెళ్ళారు. ఈ క్రమంలో గొర్రెల మందను జీడివాగు వద్ద గల రోడ్డు దాటిస్తుండగా ఏటూరునాగారం వైపు నుండి మంగపేట వైపు వెలుతున్న టిఎస్ 28టీ 6288 అనే లారీ అతివేగంతో వచ్చి గొర్రెల మందపై నుండి దూసుకుని పోయింది. ఈ ఘటనలో 10 గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరి తెలియజేశారు. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు లక్ష రూపాయలు వరకు ఉంటుందని, నష్టం జరిగిందని సత్యం ఆవేదన చెందుతూ కన్నీటి పర్యంతమయ్యాడు. అతివేగంగా లారీని నడిపి గొర్రెల మృతికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం.

## సైన్స్ ఎగ్జిబిషన్‌లో భూపాలపల్లి విద్యార్థుల ప్రభంజనం

*భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



దక్షిణ భారతదేశ సైన్స్ ఫేయిర్ 2023లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి మూడు ప్రాజెక్టులు ప్రదర్శించగా రెండు ప్రాజెక్టులకు స్పెషల్ బహుమతులు అందుకున్నారు. గివ్ ప్లాస్టిక్, టేక్ పెట్రోల్ అనే ప్రాజెక్టును ప్రదర్శించిన మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్ధి సోని కృష్ణ, గైడ్ టీచర్ శివకుమార్, లైఫై టెక్నాలజీ అనే ప్రాజెక్టును ప్రదర్శించిన ఆదర్శ పాఠశాల కాటారం విద్యార్ధి యశ్వంత్ గైడ్ టీచర్ అంకమ్మరావులకు ప్రత్యేక బహుమతులు అభించాయి. ఈ సందర్భంగా కేరళలో నిర్వహించిన సైన్స్ ఫేయిర్‌లో విద్యార్థులకు, గైడ్ టీచర్‌లకు మెమొంటో, సర్టిఫికెట్‌లను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ రాంకుమార్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి అభినందనలు తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలపై సమరం

*భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*

కేంద్రలోని మోది, తెలంగాణలోని సీఎం కేసిఆర్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా 6వ రోజు భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో యాత్ర కొనసాగింది. గడ్డిగానిపల్లిలో రాహుల్‌గాంధీ చిత్రంలో కూడిన గోడ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రేస్ పార్టీ జిల్లా అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ఇతర నాయకులతో కలసి గండ్ర సత్యనారాయణరావు కాంగ్రేస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. జోడో యాత్ర గడ్డిగానిపల్లి, సెగ్గెంపల్లి, కాశీంపల్లి, చల్లూరిపల్లి, బెద్దెలపల్లి,



సీఆర్‌నగర్, బాంబులగడ్డ వరకు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై ఈడీ, సీబీఐ ద్వారా దాడులు చేయించటం జరుగుతుందని, నోటీసులు జారీ చేయటం జరుగుతుందని, కేసులు నమోదు చేసి బయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు. దేశంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం పాలన సాగిస్తుందని, తెలంగాణలో సీఎం కేసిఆర్ కుటుంబ పాలన, రాజరిక పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను మరచి బూటకపు వాగ్ధానాలతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకులు బుర్ర కోమురయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పృద్వీ, అయిలవేని రమేష్, చుంచుల మహేష్, దూడపాక శంకర్, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, రామినేని రవీందర్, వేణుగోపాల్, రఘుపతిరెడ్డి, ఉడుత మహేందర్, నగునూరి రజనీకాంత్, చరణ్, తోట రంజిత్, బౌతు రాజేష్, బడితెల స్వామి, బడితెల ప్రసాద్, జోరు వెంకటేశ్వర్లు, గోనే శివ, బాలరాజు, చల్లూరి సారయ్య, దుర్గం రఘు, తిరుపతి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజానికి గ్రంధాలయాలు తోడ్పడుతాయి

*భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



ఉత్తమ సమాజానికి గ్రంధాలయాలు తోడ్పడుతాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ 2023=24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రంధాలయాల అభివృద్ధి పన్నుపై ఆధారపడి ఉందని, ఉత్తమ సమాజం కావాలంటే పన్ను అధికంగా వసూలు కావాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి రావల్సిన పన్నును చెల్లించాలని, జిల్లా పంచాయతి అధికారి స్పందించి చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యదర్శి టీ శ్రీలత, జిల్లా పౌరసంబందాల, సమాచార అధికారి శ్రీధర్, జిల్లా విద్యా శాఖ నుండి శనిగరపు భద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ హరీష్, గ్రంధాలయ సిబ్బంది చంద్రమౌళి పాల్గొన్నారు.

# నేటినుండి మానుకోట పట్టణంలో ఐదు రోజుల పండుగ

- ఏ ఇంట చూసినా పండుగ వాతావరణం
- ఐదు రోజులు బొడ్రాయి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి
- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



మహబూబాబాద్, ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో నిర్మాణం చేసుకున్న బొడ్రాయిని ఇప్పటివరకు ఆ వేడుకలను జరుపుకోకపోవడంతో ఇటీవల పట్టణానికి చెందిన కొంతమంది ప్రముఖులు, వేదపండితుల సూచనల మేరకు ముందుకొచ్చి పట్టణంలోని పాతబజారు వేణుగోపాల స్వామి దేవస్థాన సమీపాన బొడ్రాయి పున:ప్రతిష్టాపన చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం ఆవరణలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ నేటి నుండి మానుకోట పట్టణంలో ఐదు రోజుల పాటు ఒక పండుగ వాతావరణం సంతరించుకుంటుందని ఏ ఇంటిలో చూసిన ఆడపడుచులు, బంధుమిత్రులతో కళకళలాడుతుందన్నారు. ఐదు రోజుల పాటు జరిగే బొడ్రాయి పండుగ వేడుకలకు కులమతాలకతీతంగా ప్రజలంతా ఏకమై ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండేవిధంగా సహకరించాలని కోరారు. అంతేకాకుండా అధికారులు ఈ వేడుకలకు సహకరించాలని కోరారు. నేడు జరిగే బొడ్రాయి శోభాయాత్రకు ప్రజలంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎండి ఫరీద్, నాయకులు గద్దె రవి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మార్నేని వెంకన్న, మాలె నాగేశ్వరరావు, ఎడ్ల వేణుమాధవ్, వంగ అశోక్, ఎడ్ల రమేష్, కర్పూరపు గోపి, పిల్లి సుధాకర్, బొడ్డుపల్లి ఉపేంద్ర, మాలె కాశీనాథం, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రుని జాతరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**



కురవి, జనవరి 31, ప్రభాతవార్త: ఈ నెల 18న జరుగబోయే మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రుని కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నాగమయ్య ఆలయంలో ఏర్పాటుచేసిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ స్వామివారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఆలయ పాలకమండలితో పాటు అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించి ఆలయ పరిసర ప్రాంతాలలో రోడ్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, ఆలయ ఈవో సత్యనారాయణ, ఛైర్మన్ బదావత్ రామునాయక్, సర్పంచ్ నూతక్కి పద్మా నర్సింహారావు, ఎంపీటీసి చిన్నం భాస్కర్, తహశీల్దార్ ఇమ్మాన్యుయల్, ఎంపీడీవో సరస్వతి, ఎంపిపి గుగులోతు పద్మావతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట కలెక్టర్‌పై హైకోర్టులో కేసు

**- సీనియర్ జర్నలిస్టు మట్టూరి నాగేశ్వరరావు**



మహబూబాబాద్, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర మండలాలలో ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు కబ్జాలు చేస్తున్నారనే అనేకసార్లు జర్నలిస్టు మట్టూరి పత్రికలో వార్తా కథనాలు రాగా సీనియర్ జర్నలిస్టునైన నాపై కక్ష్య కట్టి కొంతమంది ప్రజాప్రతినిధులకు కొమ్ము కాస్తూ గతంలో సీనియర్ జర్నలిస్టు కోటాలో నాకు అక్రిడేషన్ కార్డును ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు యధావిధిగా ధరఖాస్తు చేసుకుంటే కొంతమంది అక్రిడేషన్ కమిటీ సభ్యులతో కలిసి కావాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక రాష్ట్ర మీడియా అక్రిడేషన్ కమిటీ నుండి అక్రమంగా తొలగించడమే కాకుండా నాకు అక్రిడేషన్ కార్డు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని సీనియర్ జర్నలిస్టు మట్టూరి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే డా॥ బిఆర్ అంబేద్కర్ భారతదేశంలోని ప్రజలందరూ భావ ప్రకటన స్వేచ్ఛను వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో రాసిన రాజ్యాంగం ద్వారా నాకు స్వేచ్ఛాహక్కును కల్పించారు. కావున ఆయన నాకు దేవుడుతో సమానం. ఆనాడు డా॥ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మీడియా భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్‌తో పాటు డిపిఆర్వో, కమిటీ సభ్యులపై హైకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ల చేయూత

బయ్యారం జనవరి 30 ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని ముస్తాఫానగర్‌కు చెందిన షేక్‌సోందు ఇటీవల అకాల మరణం చెందగా అ నిరుపేద కుటుంబాన్ని అదుకోవడం కోసం నాటి స్నేహితులు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి తమ వంతుగా సోమవారం అకుటుంబానికి 31000( ముప్పై ఒకవేలు)లు అర్థికసహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థిమిత్రులు పుల్లూరు ఉపేందర్, సంకపల్లి సుమన్, షేక్‌ఖాసీం, పృధ్వీరాజ్, తదితరులు ఉన్నారు.

## యంపిడిఓను సన్మానించిన కార్యదర్శులు



బయ్యారం జనవరి 31 ప్రభాతవార్త: జిల్లాలో ఉత్తమ అవార్డును 26 జనవరి నాడు జిల్లాకలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందుకున్న బయ్యారం మండల యంపిడిఓను సోమవారం మండల తహాశీల్దార్‌తో పాటు మండంలోని అన్ని గ్రామపంచాయితీ కార్యదర్శులు యంపిడిఓ కార్యాలయంలోని అవరణలో అవార్డు గ్రహితను ఘనంగా శాలువాలతో సన్మానించారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## తండాలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలి



మహబూబాబాద్ రూరల్, జనవరి 31, ప్రభాతవార్త: ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్ల నిర్మాణాన్ని దామ్య తండ గ్రామ పంచాయితీ పరిధిలోని తోకబోడు తండాలో చేపట్టాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బానోత్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామ శివారు తోకబోడు తండ సమీపాన తండా వాసులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణం చేసే ప్రాంతంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండాకు వచ్చి సిసి రోడ్లు మంజూరు చేస్తున్నామని సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు కాలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు తండా వాసులకు ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నునావత్ వెంకన్న, కునుసోత్ లక్ష్మణ్, బానోత్ సుమన్, నునావత్ నందు, అశోక్, పిక్లి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 31, ప్రభాతవార్త: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీ సమస్యలపై చర్చించాలని కోరుతూ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడి అంగన్వాడీలకు బడ్జెట్ కేటాయింపులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజ, స్నేహబిందు, సంధ్య, మల్లికాంబ, మంగమ్మ, నాయకులు గద్దె రవి, పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

మహబూబాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. మంగళవారం జిలీల్లా కేంద్రంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ మిషన్ భగీరథ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నబోయిన వీరేందర్, షేక్ సైదులు, గంగరబోయిన రఘు, పెరుమాండ్ల ప్రతాప్, పైండ్ల రాధాకృష్ణ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరు వాగుకు మోక్షమెప్పుడో?


*దంతాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*

ప్రతి ఏటా వర్షాలు వచ్చిన సమయంలోనే ఆకేరు వాగు పూర్తి స్థాయిలో నిండి ప్రవహించడం వలన మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల ప్రజలకు వాగుపై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం వలన రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. గత సంవత్సరం వర్షాకాలంలో ఆకేరు వాగు నిండి పొంగి పొర్లుతున్న క్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీ, ఇతర అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి రెండు జిల్లాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను ఆకేరు వాగు నీటి మట్టం తగ్గే వరకు రాకపోకలను నిలిపివేశారు. ఆ క్రమంలోనే డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ త్వరలోనే ఆకేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. అయినా ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణం కాకపోవడం వలన మళ్లీ వర్షాకాలం వస్తున్న క్రమంలో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇదే క్రమంలో మండలంలోని పెద్దముప్పారం, రామానుజాపురం, సూర్యాపేట జిల్లాలోని మద్దిరాల మండలం, కుంటపల్లి, కు క్కడం, మాదినాపురంతో పాటు గిరి జన తండా ప్రజలకు ఎక్కువ రాక పోకలు ఉంటాయని ఇప్పటికైనా ప్రభుత్వం ఆకేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించి ప్రజల రాకపోకలతో పాటు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# వరి పంటకు ఆగ్గితెగులు, అందోళనలో రైతులు

*నర్సింహులపేట, జనవరి 31,ప్రభాతవార్త*



గతంలో ఎన్నడూ లేని విదంగా వరిపంట వేసిన ఆదిలోనే వరిపంటకు అగ్గితెగులు సోకవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వానాకాలం సీజన్లో వర్షాలు అధికంగా పడటంతోపాటు చెరువులు, కుంటలు నిండి పంట సాగుకు అనుకూలంగా లేకపోవడంతో సుమారు 1వేయ్యి ఎకరాల పైన్నే రైతులు పంటను సాగుచేయలేదు. వానాకాలం సీజన్లో సాగు చేయని రైతులు యాసంగి పంట కాలంలో ఐనా తమతమ పంటలను సాగు చేనుకుందామని, మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో 65వందల ఎకరాల వరిసాగును చేశారు. సాగు చేసిన పంటలు ఆదిలోనే సుమారు 2వేల ఎకరాలకు పైగా వరిపంటకు అగ్గితెగులు సోకి నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. ఈ అగ్గితెగులుకు ఎన్నో మందులు పిచుకారి చేసిన ఫలితం లేదని, ఆర్థిక బారం మాత్రం తప్పడం లేదంటున్నారు రైతులు.



**అగ్గితెగులు సోకి ఐదు ఎకరాలు వదిలేశాను : రైతు గడ్డి వెంకట్‌రెడ్డి**

యాసంగిలో తనకున్న ఐదు ఎకరాల పొలంలో వరిపంటను సాగు చేశాను. పంటకు నాటు వేసిన 15రోజుల్లోనే అగ్గితెగులు సోకి నష్టం వాటిల్లిందని, దీనితో రూ.1లక్ష వరకు ఖర్చుచేసిన పంటపెట్టుబడిని వదులుకోవాల్సి వచ్చిందని మండలంలోని కొంస్యలదేవిపల్లి గ్రామానికి చెందిన రైతు గడ్డి వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చలి తీవ్రతను తట్టుకోలేక పంటలకు నష్టం వాటిల్లుతుంది : ఎంఏఓ రామకృష్ణ**

రైతులు సాగుచేసిన పంటలు చలి తీవ్రత కారణంగా మండలంలోని అనేక గ్రామాల్లో వరిపంటకు అగ్గితెగులు సోకిందన్నారు. రైతులు వరిపంటకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకుని నష్ట పోకుండా చూసుకోవాలన్నారు. వీటి నివాణకు మందులను పిచుకారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## యాజమాన్య పద్దతులతో అధిక దిగుబడులు

*నర్సింహులపేట, జనవరి 31, ప్రభాతవార్త*



పంటల సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే పంటల సాగులో నూతన వ్యవసాయ యాజమాన్య పద్దతులు పాటించడంతో సాధించవచ్చునని ఏడిఏ శోభన్‌బాబు సూచించారు. మంగళవారం మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామపంచాయతీ రైతులు సాగుచేసిన వెదజల్లే వరిపంటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.....ప్రస్తుతం చలితీవ్రత ఎక్కువగా ఉన్నందున వరి పొలాలు ఎరుపురంగుకు మారి జింక్‌లోపం వలన ఎరుపుగా మారటమనే లక్షణాలను చూపిస్తుందన్నారు. రైతులు సకాలంలో నివారణ చర్యలు చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ రామకృష్ణ, సర్పంచ్ సోమిరెడ్డి, అశోక్‌రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం 44 వేలు

*నార్కట్‌పల్లి, నార్కట్‌పల్లి 31 ప్రభాతవార్త*

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలలో భాగంగా అగ్నిగుండాలు సందర్భంగా వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల ఒక్క రోజు హుండీ ఆదాయం రూ.44,006 వేల రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఆలయ సిబ్బంది, అర్చకలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం వస్తువులు సమకూర్చిన హంస ఫౌండేషన్

*తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలో తొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హంస ఫౌండేషన్ అధ్యక్షురాలు చెరుకు లక్ష్మి సుధాకర్ మూడు నెలలకు సరిపడా అల్పాహార వస్తువులను సోమవారం అందజేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు రోజు ఉదయం 8 గంటలకు పాఠశాలకు వెళ్లడంతో ఉదయంఅల్పాహారం కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలపగానే స్పందించి అల్పాహార వస్తువులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పత్తేపురం విజయ్, హంస ఫౌండేషన్ సభ్యులు పోరెళ్ల విప్లవకుమార్, మేడబోయిన వెంకన్న, గణేష్, సాగర్, చంద్ర,రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు బస్సు ప్రారంభం

*తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ అంబేద్కర్‌నగర్‌కు చెందిన లబ్దిదారులకు దళిత బంధు స్కీం ద్వారా మంజూరైన మోనో ఫోర్స్ ట్రావెలర్స్ బస్సు, స్విఫ్ట్ డిజైన్ కారును బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పురుషోత్తం, వార్డు కౌన్సిలర్ ఫత్తేపురం సరిత,శ్రీనివాస్, సోమేష్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

**- సిపిఐ (ఎంఎల్), ప్రజాపంద**

*నెల్లికుదురు, జనవరి 31, ప్రభాతవార్త*



సామన్య ప్రజలపై బారం మోపే విదంగా ఉన్న పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి ప్రభుత్వం తక్షనమే ఉపసంహరించుకోవాలని ప్రజాపంథ పార్టీ సీనియర్ నాయకులు బండపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు సిపిఐ (ఎంఎల్), ప్రజాపంద ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఏఈకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఇప్పటికే ప్రభుత్వం విదించిన విద్యుత్ చార్జీలను చెల్లించలేక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోంటున్న నేపద్యంలో ఏసిడి చార్జీల పేరుతో మళ్ళీ విద్యుత్ చార్జీలను పెంచడంతో ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డచందంగా తయారైందన్నారు. ప్రభుత్వం 24గంటల పేరుతో ఇస్తున్న కరెంటు నేడు 9గంటలకే కుదించారని, వెంటనే పాతవిదానం ప్రకారం వ్యవసాయ బావులకు 24గంటల విద్యుత్ ఇవ్వాలని,పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహిరించుకోవాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్), ప్రజాపంద నాయకులు పల్లెల పాపారావు, ఇరుగు అనీల్, చదల ప్రశాంత్, మురళి, రాములు,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

*దంతాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*

ప్రతి మూడు నెలలకొకసారి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు ఎంపీపి వోలాద్రి ఉమ అధ్యక్షతన నిర్వహించే మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి నేడు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఎంపిడీవో విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ హాజరు కానున్న సందర్భంలో అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

*నర్సింహులపేట, జనవరి 31, ప్రభాతవార్త*

నిరుపేదలకు వరం సిఎం సహాయనిధి అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కౌంసల్య దేవిపల్లికి చెందిన కందుకూరి మంజుల కుటుంబానికి సిఎం సహాయనిధి ద్వార మంజూరైన చెక్కు రూ.25వేలను వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని సతీష్‌గౌడ్, నరేష్ నాయక్, సుబ్బారావు, విజకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్యాపురంలో చోరీ

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలోని ఒకరి ఇంట్లో పట్టపగలే చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళాలు పగులగొట్టి లోనికి చొరబడ్డ దొంగలు నగదు, బంగారం ఎత్తుకెళ్లారు. గూడూరు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపిన ప్రకారం చోరీ సంఘటన వివరాలిలా ఉన్నాయి. అయోద్యాపురం గ్రామానికి చెందిన ప్రైవేటు డ్రైవర్ గట్టు రమేష్, అతని భార్య ఇంట్లో లేని సమయంలో సోమవారం సాయంత్రం తాళాలు పగులగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న రూ.40వేల నగదుతో పాటు కొన్ని బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన మొత్తం రూ.లక్ష ఉంటుందని, భాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు.

## రామగుండం సిపిని కలిసిన సింగరేణి జిఎం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం పోలీస్ కమీష నర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీక రించిన రెమ రాజేశ్వరీని సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ కమీషన రేట్‌లోని ఆమె ఛాంబర్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, మొక్క అందజేసి సత్కరించారు. రామగుండం ఏరియాలో విస్తరించున్న సింగరేణి కోల్ మైన్‌ల గురించి సిపికి జిఎం వివరించారు. కోల్ బెల్ట్ ఏరియాలో శాంతి భద్రతల విషయంలో వారి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

## ఉత్తమ అధికారి మచ్చ్యగిరి నరేందర్‌కు సన్మానం

*రామగిరి, జనవరి31, ప్రభాతవార్త*

రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ప్రాజేక్టు అధికారి మచ్చ్యగిరి నరేందర్ అందుకోనున్నా విష యం తెలిసింది. ఈక్రమంలో ఆయనను టీబీజీకెఎస్ ఆర్జీ3 మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. వివరాల్లోకి వేళ్ళితే జనవరి 26న కొత్తగూడేంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి యజమాన్యం నుంచి ఉత్తమ అధికారి అవార్డును అందించారు. ఈక్రమంలో ఆయనను కలిసిన ఆర్జీ3 ఏరియాలోని టీబీజీకెఎస్ ఆర్జీ3 మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పాగుచ్ఛమిచారు. ఈసందర్భంగా నాగేల్లి మాట్లాడుతూ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ప్రాజేక్టు అధికారి మచ్చ్యగిరి నరేందర్ ఓసిపి వీస్తరణ త్వరగా పూర్తి అవ్వడంలో ఆయన చేసి కృషికి అదే విధంగా ఆయన సమర్ధవంతమైన విధులకు గుర్తింపుగా ఉత్తమ అధికారి అవార్డు రావడం ఆనందనీయమని మరిన్ని అవార్డులను ఆయనకు రావాలని అంకాక్షించారు. ఈకార్యక్రమంలో టీబీజీకెఎస్ సెంటల్ కమీటీ కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, రెసిడెన్షియల్ కమీటి సభ్యులు బత్తుల రమేష్, శ్రీకాంత్ రావు, తదితరులున్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

*ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :*




ఇటీవల జరిగిన గణ తంత్ర్య దినోత్సవ వేడు కల్లో భాగంగా ఉత్తమ తహ సీల్దార్‌గా ఇబ్ర హీంపట్నం తహసీల్దార్ మహే శ్వర్, ఉత్తమ పంచా యితీ కార్యదర్శిగా ఇబ్ర హీంపట్నం పంచా యితీ కార్యదర్శి చెదలు నారాయణలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వారిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ మహేశ్వర్, పంచాయితీ కార్యదర్శి నారా యణలు రాబోయే రోజుల్లో అనేక అవార్డులు అందుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్, ట్రెజరి గూడ ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షుడు జింక శ్రీనివాస్, జాయింట్ సెక్రటరి అనంత్‌రెడ్డి, సభ్యులు రెబ్బటి రాజశేఖర్, గూడ భూమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*

గూడూరు పట్టణానికి సంబంధించి అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్‌ను నూతనంగా ఏర్పాటు చేసారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో మంగళవారం ఏర్పాటు చేసిన వాకర్స్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొని నూతన కమిటినీ కూడా వేసారు. గౌరవాధ్యక్షుడిగా జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, అధ్య క్ష, ఉపాధ్యక్షులుగా భూక్య బాలు, బానోతు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా పెనక ప్రభాకర్, కార్యదర్శులుగా వాంకుడోతు గోపినాథ్, ఊకె లక్ష్మయ్య, కోషాధికారిగా బత్తుల శ్రీనివాస్, సలహాదారులుగా స్వామి, వెంకటేశ్వర్లు, వీరన్న, రవి, వెంకన్న, మల్లన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ ఆరోగ్య గూడూరుగా మార్చుడానికి తమ అసోసియేషన్ కృషి చేస్తుందని, ఆరోగ్య ం పట్ల అవగాహన కలిగించే కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుడతామని తెలిపారు.

## మెరుగైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన సమావేశం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కోశార్ క్లైమేట్ ఇండియా ప్రైవే లిమిటెడ్ వారి సహకారంతో ఫిబ్రవరి 4న 11 గంటలకు ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ రైతు వేదికలో ఒంటిగంటకు ధూళికట్ట రైతు వేదికలో జీవనోపాధి రైతులకు కార్బన్ ఫైనాన్స్ ద్వారా మెరుగైన వ్యవసాయ పద్ధతులు అనే ప్రాజెక్టు కింద సాంప్రదాయ సాగులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి పెంబర్తి రాజేశ్వరి తెలిపారు. నీటి యాజమాన్య పద్ధతులతో వరిలో జిహెచ్‌జి ఉద్గారాలను తగ్గించి పరిరక్షణ పద్ధతులపై సేంద్రియ కార్బన్ పునరుద్ధరణ వరి నాటే విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తామని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని పంటలపై తమకున్న సందేమాలను అభిప్రాయాలను తెలిపాలని కోరారు.

## ముగిసిన అటల్ బీహర్ వాజ్‌పేయ్ క్రికెట్ టోర్నమెంట్

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



బిజెపి యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలంలోని చింతలపేట గ్రామంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న అటల్ బీహరి వాజ్‌పేయ్ క్రికెట్ టోర్నమెంట్‌లో 24టీంలు తలపడగా అద్భుతమైన ప్రతిభను కనబరిచగా వెల్లుల్ల టీం విన్నర్‌గా నిలిచి ట్రోఫితో పాటు రూ.15వేలను మొదటి బహుమతిగా మంగళవారం పొందారు. అలాగే వెంపేట టీం రన్నర్‌గా నిలిచి కప్పుతో పాటు రూ.10వేల నగదును ద్వితీయ బహుమతిగా పొందారు. ఈ మేరకు సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుకోవచ్చన్నారు. అలాగే మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించవ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు పులి సంజీవ్, బద్ద శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి, బిజెవైఎం నాయకులు బత్తుల శ్రీనివాస్, తుకారాం గౌడ్, గుంటుక నాగరాజ్, సురపాక రమేష్, గణేష్, అలిశెట్టి రమేష్, మనోజ్, రాహుల్, విష్ణు, హరీస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు 153 మందికి పరీక్షలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశామని తెలియదు వైద్యాధికారి నిస్సి కృష్ణ తెలిపారు. 14 మందికి రీడింగ్ అద్దాలను ఇచ్చామన్నారు. ఈ శిబిరంలో క్యాంపు వైద్యాధికారి ఎఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.




## మానవ హక్కులకు భంగం కలిగించవద్దు


*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*




సమాజంలోని ఎవరు కూడా పౌర హక్కులకు భంగం కలిగించే ప్రయత్నం చేయవద్దని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ దళిత, గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వారికి అవసరమైన సేవలను అందించడానికి అధికార యంత్రాంగం కూడా ఎప్పటికీ సిద్దంగా ఉంటుందన్నారు. పౌరుల హక్కులు, భాధ్యతల గురించి ఈ సందర్భంగా వివరించారు. ప్రతి నెల చివరి రోజున ప్రాంతాల వారీగా పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సభ్యురాలు గుగులోతు సుచిత్ర, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిడిఓ రోజారాణి, ఎస్ఐ సతీష్‌గౌడ్, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*గూడూరు, జనవరి 31, ప్రభాతవార్త*



ప్రజల నేత్ర ఆరోగ్యాన్ని ధృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టి కంటివెలుగు రెండవ దశ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఎస్ఐ బి.సతీష్‌గౌడ్ కోరారు. మండలంలోని తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని పాటిమీదితండా గ్రామపంచాయతి పరిధిలో మంగళవారం నుండి నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్‌తో కలిసి ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షల అనంతరం వైద్యులు గుర్తించిన రీతిలో వారి అవసరాలను బట్టి ప్రభుత్వమే ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తుందని, ఆపరేషన్ తప్పనిసరి అయినవారికి కూడా ప్రభుత్వమే కంటి ఆపరేషన్‌లు చేయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు రాధనర్సింహనాయక్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలి

### -ఆర్డీఓ వినోద్‌కుమార్

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

మున్సిపల్ వాహనాలతో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్డీఓ వినోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 14వ వార్డు గంగపుత్ర సంఘం, నాలగవ వార్డు అర్బన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను మున్సిపల్ కమీషనర్ డి.రాజ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. గురించి ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు సెంటర్లకు తీసుకరావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా.సందీప్, సీనియర్ ఆసిస్టెంట్ రాజేంధర్, ముజిబ్, ఎఎన్ఎం శారద, సరస్వతి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో కేటిఆర్‌కు నిరసన శగ

## కేటిఆర్ గోబ్యాక్ అంటూ ఎన్ఎస్‌యూఐ నేతల నినాదాలు

## విద్యార్థులపై బిఆర్ఎస్ నేతల దాడి... కేటిఆర్ పర్యటనలో ఉద్రిక్తత

**ప్రభాతవార్త ప్రతినిది, హన్మకొండ/ కమలాపూర్:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపనలకు మంగళవారం మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటిఆర్ మంగళవారం ప్రత్యేక విమానంలో కమలాపూర్ మండలం గూడూరుకు చేరుకున్న సందర్భంగా విద్యార్థుల సమస్యలు కేటిఆర్‌కు విన్నవించడానికి ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నేతలు ప్రయత్నించగా టిఆర్ఎస్ నేతలు, పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సుమారు 20మంది ఎన్ఎస్‌యూఐ నేతలు కేటిఆర్ఎస్ కాన్వాయి వద్దకు దూసుకు రావడం, కేటిఆర్ గో బ్యాక్ అని నినాదాలు చేయడంతో టిఆర్ఎస్ పార్టీ నేతలు, విద్యార్థులపై తీవ్రంగా విరుచుకుపడి దాడి చేయడంతో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. కాగా కాన్వాయి అడ్డంగా దూసుకు వస్తున్న ఎన్ఎస్‌యూఐ విద్యార్థులను నేతలను కాన్వాయి ముందు నుంచి తప్పించేందుకు పోలీసులు విద్యార్థులను పక్కకు తోయడంతో పోలీసులకు, ఎన్ఎస్‌యూఐ నేతలకు వాగ్వివాదం జరిగింది. కాగా బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అత్యుత్సాహం చూపుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పిడిగుద్దులు కురిపించారు. విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనట్లు తెలుస్తుంది. కాగా విద్యార్థుల సమస్యలు కేటిఆర్‌కు విన్నవించడానికి వస్తే బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు గుండాల్లా ప్రవర్తించి తీవ్రంగా కొట్టారని ఎన్ఎస్‌యూఐ రాష్ట్రఅధ్యక్షుడు వెంకట్ దాడిని తీవ్రంగా ఖండించారు.





# జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో కాంస్య పతకం

## విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు



**మహబూబాబాద్ రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుండి 25 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లిలో జరిగిన సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఈదులపూసపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి బి. నిహారిక మిక్స్‌డ్ – డబుల్స్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చి గెలుపొందడంతో కాంస్య పతకం సాధించడంతో మంగళవారం పాఠశాల ఆవరణలో నిహారికను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రమౌళి, పిఈటి మహంకాళి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రూపారాణి, ప్రవీణ్, రామ్మోహన్ రావు, ఉప్పలయ్య, బిక్కు, శ్రీనివాసరావు, ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు, కోటయ్య, కామేశ్వర్, వీరేందర్, శ్రీదేవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థిని స్వరూప

**మరిపెడ, ప్రభాతవార్త :** ఈఎల్‌టిపిఎ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆంగ్ల భాషానైపుణ్యాలపై జిల్లా స్థాయిలో జరిగిన పోటీలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థిని నందిగామ స్వరూప అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం వల్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇలియట్ ప్రేమ్, గైడ్ టీచరు దీప్తి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ స్వరూపను అభినందించారు.

మారుమూల ప్రాంతమైన మరిపెడ నుండి స్వరూప రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఎస్ఎంసీ చైర్మన్ గండి విష్ణు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం అంకిత భావంతో పని చేయడం వల్లనే ఇటువంటి ఫలితాలు సాధిస్తున్నారని, కార్పోరేటు విద్యను మోడల్ స్కూల్ విద్యార్థులు పొందుతున్నారని, అన్ని రంగాల్లో ముందుంటున్నారని ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, చైర్మన్ విష్ణులు అన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనపరచాలని ఆశాభాహం వ్యక్తం చేశారు.





# హన్మకొండ నూతన కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ**



రాష్ట్ర ప్రభుత్వ ఐఏఎస్ అధికారుల బదిలిల్లో భాగంగా హన్మకొండకు నూతన కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన రాజీవ్‌గాంధీ హనుమంతు నిజామాబాద్‌కు బదిలీ అయినట్లు ఆయన స్థానంలో సిక్తాపట్నాయక్ కలెక్టర్‌గా విధులు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

# ములుగు జిల్లాలో సరి కొత్తగా సర్కారు పాఠశాలలు




## కార్పోరేట్ కు ధీటుగా సౌకర్యాలు

## మనఊరు-మనబడిలో 125 పాఠశాలలు

## రూ.26.5 కోట్లతో ముస్తాభవుతున్న పాఠశాలలు


## మొదటి విడతలో రూ.1.19 కోట్లతో 13 భవనాలు

## కలెక్టర్ చొరవతో మొదటి పాఠశాలల పనులు పూర్తి

## పేదలకు కారో ్పరేట్ స్థాయి విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 125 ప్రభుత్వ పాఠశాలలు మొదటి దశలో ఎంపిక కాగా నేటి వరకు రూ. 1.19 కోట్లతో 13 పాఠశాలలు సర్వాంగ సుందరంగా ముస్తామైనట్లు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తెలిపారు. కార్పోరేట్ స్థాయిని తలపించేలా మొదటి విడత పాఠశాలలు గ్రామాలకే తలమానికంగా ఉండనున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించి నాణ్యమైన చదువుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. ములుగు జిల్లాలో విద్యాభివృద్ధి ధ్యేయంగా విద్యార్థులకు పాఠశాల భవనాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో అదనపు తరగతి గదులు అధునాతన మరుగుదొడ్లు, మూత్రశాలలు, త్రాగునీటి వసతి, కిచెన్ షెడ్లు, వాకింగ్ ట్రాక్‌లు, గ్రీనరీ, డ్యుయల్ డస్కులు, బ్లాక్ బోర్డులు, డిజిటల్ క్లాసు రూంలు, లైబ్రరీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి వాటికి సరిపడా ఫర్నీచర్‌ను సమకూర్చుతున్నట్లు కలెక్టర్ వివరించారు. శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలల భవనాలు మన ఊరు-మన బడి కార్యక్రమంలో పునర్నిర్మాణాలు చేపట్టి సుమారు జిల్లాకు 125 పాఠశాలలకు గాను 26.5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మొదటి దశలో జిల్లాలోని 13 పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన అన్నారు. ఏటూరునాగారం మండలంలోని ఆకులవారి ఘనపురం ప్రాథమిక పాఠశాల, ఏటూరునాగారం ప్రాథమిక పాఠశాల, గోవిందరావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల, కన్నాయిగూడెం మండలంలో ప్రాథమిక పాఠశాల, గుర్రేవుల, మంగపేట మండలం ప్రాథమికోన్నత పాఠశాల, బాలన్న గూడెం, ములుగు మండలంలోని మల్లంపల్లి ప్రాథమిక పాఠశాల, తాడ్వాయి మండలం లోని ప్రాథమిక పాఠశాల, ఇందిరానగర్, వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెరువు పల్లె ప్రాథమిక పాఠశాల, వెంకటాపురం మండలం ప్రాథమిక పాఠశాల, నాయకుల గూడెం, వెంకటాపురం ఆర్.ఆర్ పురం కాలనీ, వాజేడు మండలంలోని బొల్లారం ప్రాథమిక పాఠశాల, రామాపురం పాఠశాల భవనాలు నేటి వరకు అన్ని సౌకర్యాలతో రూపుదిద్దుకున్నాయని తెలిపారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా రూపు దిద్దుకున్న పాఠశాలలు విద్యాభివృద్ధి కోసం అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ వివరించారు.







# పారిశుద్ధ్య నిర్వాహణపై కార్యదర్శి నిర్లక్ష్యం..?

## ట్రాక్టర్‌లో డిజీల్ లేక చెత్తను తొలంగించలేక పోతున్నాం

## తాడిచర్ల పారిశుద్ధ్య కార్మికుల జవాబు

**మల్హర్‌రావు, జనవరి 31, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని పంచాయతీ ట్రాక్టర్‌లో డిజీల్ లేక పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేటపట్ట లేకపోతున్నామని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు. గ్రామంలోని ఆయా వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీలోని చెత్తను కుప్పలు కుప్పలుగా పోసి వాటిని పంచాయతీ ట్రాక్టర్‌లో డిజీల్ లేక తొలగించక పోవడంతో తమన వార్డు ప్రజలు నిలదీస్తున్నట్లు పంచాయతీ కార్మికులు చెబుతున్నారు. ప్రతి రోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులు చెప్పడమే తప్ప వాటి నిర్వాహణకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. మండలకేంద్రమైన తాడిచర్లలోని చిటిపల్లెలో డ్రైనేజీ నుండి తీసిన వ్యర్థ పదార్థాలు చెత్త చెదారం తమ ఇండ్ల ముందర కుప్పలు పోసి వాటిని తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని చీటిపల్లె ప్రజలు మండిపడుతున్నారు. పారిశుద్ధ్య నిర్వాహణ పట్ల పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా తాము దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాలు, దుర్వాసన వల్ల రోగాల భారిన పడుతున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా తాడిచర్ల పంచాయతీ పారిశుద్ధ్యం నెలకొందని పలువురు ప్రజానీకం చెబుతున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తాడిచర్ల ప్రజలు కోరుతున్నారు.



